
గురువారం 24, జూలై 2025

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## 'హరిహర వీరమల్లు' సూపర్ హిట్ కావాలి

పవన్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ శుభాకాంక్షలు 4

# ఏపీ.. పెట్టుబడులకు గేట్ వే!




- ఏడాదిలోగా 120 బిలియన్ డాలర్ల పెట్టుబడుల సాధన లక్ష్యం
- నిర్మాణ రంగం, నాలెడ్జ్ ఎకానమీ ప్రాజెక్టులకు అమరావతిలో అవకాశం
- ఏపీలో నో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం
- యూఏఈ ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సులో సీఎం చంద్రబాబు
- ఏపీఈడీబీ -యూఏఈ ఇన్వెస్టోపియా మధ్య ఎంఓయూ

2

## ప్రకాశిస్తున్న విశాఖ!



- ❑ నగరానికి మరికొన్ని ప్రతిష్టాత్మక సంస్థలు
- ❑ రూ.20 వేల కోట్ల పెట్టుబడులకు 9వ ఎస్ఐపీబీలో ఆమోదం
- ❑ 4 కంపెనీల ద్వారా 50 వేలమందికి ఉపాధి, ఉద్యోగాలు
- ❑ విశాఖ గ్రాఫ్ దూసుకుపోతోందంటూ నారా లోకేష్ వ్యాఖ్య
- ❑ భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు విశాఖ మాస్టర్ ప్లాన్
- ❑ మౌలిక వసతులకు లోటు లేకుండా ప్రణాళికలు
- ❑ అధికార యంత్రాంగానికి సీఎం చంద్రబాబు దిశనిర్దేశం
- ❑ రూ.16,466 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు సిఫి ఓకే

3

## అప్రమత్తతతోనే అందరికీ ఆరోగ్యం

- ◆ ముందు జాగ్రత్త చర్యలతో వ్యాధులకు దూరం
- ◆ ఆరోగ్య పరిరక్షణపై అవగాహనతో వైద్య ఖర్చుల నియంత్రణ
- ◆ యోగాతో అద్భుత ఫలితాలు.. యోగాధ్యయన పరిషత్ పునరుద్ధరణ
- ◆ అవసరం లేకున్నా సిజేరియన్లు సరికాదు....
- ◆ సాధారణ ప్రసవాలను మరింత ప్రోత్సహించాలి
- ◆ ఐపీఎంలో 150 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్
- ◆ వైద్యారోగ్య సమీక్షలో సీఎం చంద్రబాబు స్పష్టం

4





### మంత్రి లోకేష్ చొరవ..

## విశాఖకు పెట్టుబడుల వరద!

- ❑ మారనున్న సాగరనగర రూపురేఖలు
- ❑ 50వేల ఉద్యోగాలు కల్పించే 20,216 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం
- ❑ ఏడాది కాలంగా మంత్రి అవిశ్రాంత కృషి
- ❑ ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా ఐటీ, డేటా సెంటర్లు, జీసీసీలపై దృష్టి

5

### డేటా విప్లవంతో

## అపార అవకాశాలు

- సమర్థవంతంగా అందిపుచ్చుకుంటాం
- పరిపాలనలో ఏఐ వినియోగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు
- ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ కోర్సులతో కరిక్యులమ్‌లో మార్పులు
- డిజిటల్ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి యుఏఈ సహకారం తీసుకుంటాం
- ఇన్వెస్టోపియా - ఆంధ్రప్రదేశ్ సదస్సులో మంత్రి నారా లోకేష్

5




## నిజమైన యూత్ ఐకాన్ మంత్రి లోకేష్

- ◆ టెక్నాలజీపై ఆయన లోతైన అవగాహన స్ఫూర్తిదాయకం
- ◆ ఆయనతో ఫైర్‌సైడ్ చాట్ గొప్ప అనుభూతి



- ◆ ఏపీని టెక్నాలజీ, ఏఐ హబ్‌గా మార్చేందుకు నిరంతర కృషి
- ◆ జీ 42 ఇండియా సీఈఓ మనుకుమార్ జైన్ ప్రశంసలు

3

నమ్ముకున్న కార్యకర్తలకు

## ఐదేళ్లలో రూ.50 కోట్లు

- సొంతనిధుల ద్వారా ఏటా రూ.10 కోట్లు

- 175 మందికి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి నారాయణ

6

చైతన్యరథం




# ఏపీ.. పెట్టుబడులకు గేట్ వే!

- ఏడాదిలోగా 120 బిలియన్ డాలర్ల పెట్టుబడుల సాధన లక్ష్యం
- నిర్మాణ రంగం, నాలెడ్జ్ ఎకానమీ ప్రాజెక్టులకు అమరావతిలో అవకాశం
- ఏపీలో నో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం
- యూఏఈ ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సులో సీఎం చంద్రబాబు
- ఏపీఈడీబీ -యూఏఈ ఇన్వెస్టోపియా మధ్య ఎంఓయూ




అమరావతి (చైతన్య రథం): అంతర్జాతీయ పెట్టుబడులకు ఏపీ గేట్ వేగా మారుతుందని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఏడాదిలో ఆంధ్రప్రదేశ్ 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తుందన్నారు. అందుకు అనువుగా రాష్ట్రంలో విధానాలకు రూపకల్పన చేశామని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు ప్రాజెక్టులకు తాను సమన్వయకర్తగా ఉంటానన్నారు. సుదీర్ఘ తీరప్రాంతంతోపాటు చమురు, గ్యాస్, ఫుడ్ ప్రాసెసింగ్, మైనింగ్, పర్యాటకం, ఆతిథ్యం ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు. బుధవారం విజయవాడలోని ప్రయివేట్ హోటల్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ 2025 సదస్సుకు యూఏఈ ఆర్థిక, పర్యాటక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. వ్యూహాత్మకంగా తూర్పుతీర ప్రాంతంలోవున్న ఏపీ ఉత్తర- దక్షిణ భారత్‌లకు వారధిగా ఉందని సీఎం అన్నారు. భారత్‌లో ఏపీని సందర్శించిన తర్వాతే ఇతర ప్రాంతాలకు వెళ్లి చూడాలని దావోస్‌లో యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ తౌఖ్ అల్ మర్రిని ఆహ్వానించానని... ఈమేరకు ఏపీలోని విజయవాడలో ఇన్వెస్టోపియా సదస్సు నిర్వహించినందుకు అబ్దుల్లాకు ధన్యవాదాలు చెబుతున్నానని సీఎం వ్యాఖ్యానించారు.

## యూఏఈ- భారత్ సంబంధాల్లో ఏపీది కీలకపాత్ర

ప్రతికూలతలు, సవాళ్లు ఉన్నా దుబాయ్‌ని పర్యాటక స్వర్గధామంగా అక్కడి పాలకులు మార్చారని ముఖ్యమంత్రి అన్నారు. దుబాయ్‌లో ఇంటర్నెట్ సిటీ ఏర్పాటు చేస్తే తాను హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మించానన్నారు. 2021లో ప్రపంచమంతా కరోనా ప్రభావంతో ఇబ్బందుల్లో ఉంటే.. యూఏఈ విభిన్నంగా ఆలోచించి ఇన్వెస్టోపియాను స్థాపించి ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులకు తలుపులు తెరిచిందన్నారు. 1.1 కోట్లమంది జనాభావున్న యూఏఈలో 38 శాతం భారతీయులు ఉన్నారని వివరించారు. విశ్వసనీయమైన భాగస్వామ్య దేశంగా భారతీయులకు యూఏఈ విస్తృతమైన అవకాశాలు కల్పిస్తోందని, అలాగే భారతీయులు కూడా ఆ దేశానికి సేవలు అందిస్తున్నారన్నారు. 2024-25లో 100 బిలియన్ డాలర్ల వాణిజ్యం భారత్ -యూఏఈల మధ్య జరిగితే అందులో 1.5 బిలియన్ డాలర్ల వాణిజ్యం ఏపీనుంచి జరిగిందని సీఎం వెల్లడించారు.

## భారత్ ఆర్థిక లక్ష్యాలు- ఏపీ ప్రత్యేకతలు

ప్రస్తుతం 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్.. 2029నాటికి మూడో స్థానానికి చేరుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ప్రయాణంలో ఆంధ్రప్రదేశ్ కూడా కీలకమైన భాగస్వామి అవుతుందని స్పష్టం చేశారు. తూర్పు తీర గేట్ వేగా ఉన్న ఏపీ వ్యూహాత్మకమైన ప్రాంతంలో ఉందని, అపారమైన వనరులున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. 2047నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించామని సీఎం స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటీ నిపుణుల్లో ఎక్కువమంది తెలుగు రాష్ట్రాలకు చెందిన వారేనన్నారు. ప్రస్తుతం ఏపీలో నో పావర్టీ మిషన్‌తో పనిచేస్తున్నామని.. దీని కోసం పీ-4 విధానాన్ని అమలు చేస్తున్నట్టు వివరించారు. పీ-3 ద్వారా పెట్టుబడులకు మౌలిక వసతులు కల్పించటం లక్ష్యంగా పనిచేస్తే.. పీ-4 ద్వారా పేదలకు చేయూతను ఇస్తున్నట్టు తెలిపారు.

## టెక్నాలజీ ఆధారిత పాలన, పెట్టుబడులకు ప్రోత్సాహం

అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలోనే దేశానికి క్వాంటం వ్యాలీని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని సీఎం వివరించారు. 2026 జనవరినాటికి ఏపీలో క్వాంటం వ్యాలీ ప్రారంభమవుతుందన్నారు. యూఏఈ తరహాలోనే ఆంధ్రప్రదేశ్‌లోనూ పాలన అంతా ఆన్‌లైన్‌లో జరిగేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 550 పౌర సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం టెక్నాలజీని పెద్దఎత్తున వినియోగిస్తున్న రాష్ట్రంగా ఏపీ ఉందన్నారు. ఆధార్‌తోపాటు ఇళ్లను కూడా జియో ట్యాగింగ్ చేసి ప్రభుత్వ సేవలు అందిస్తున్నట్టు వివరించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించినట్టు తెలిపారు. నీటి వనరులు, వ్యవసాయం, పండ్ల ఉత్పత్తి, డైరీ, ఆక్వాలాంటి రంగాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందన్నారు. డిజిటల్ టెక్నాలజీ వినియోగం, నైపుణ్యమున్న మానవ వనరుల పరంగానూ ఏపీ బలంగా ఉన్నట్టు సీఎం వివరించారు.

## ప్రతిపాదనలతో వచ్చి పెట్టుబడులు పెట్టండి

పెట్టుబడి పెట్టాలని భావించిన మరుక్షణం నుంచే అనుమతులు వచ్చే వరకూ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని సీఎం హామీ ఇచ్చారు. అనుమతుల అంశాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం నేరుగా పర్యవేక్షిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ఈజ్ ఆఫ్ డూయింగ్- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లను వచ్చి పరీక్షించుకోవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు. సమీప భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీ రంగానిదేనని.. 5 గిగావాట్ల ఉత్పత్తి దేశీయ లక్ష్యంలో ఏపీ కూడా ముఖ్య భాగస్వామిగా మారుతుందన్నారు. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడ ప్రాంతాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. దేశంలోనే మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని తయారు చేస్తామన్నారు. దీనికి సంబంధించి ఒక ఏడాది యాక్షన్ ప్లాన్ కూడా సిద్ధం చేశామన్నారు. పర్యాటకం, ఆతిథ్యం, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరోస్పేస్, ఆయిల్ గ్యాస్, పెట్రో కెమికల్స్ రంగాల్లోనూ ఏపీలో ఆకాశమే హద్దుగా అవకాశాలున్నట్టు సీఎం స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మాణం, నాలెడ్జి ఎకానమీ రంగాల్లో పెట్టుబడులు పెట్టొచ్చన్నారు. త్వరలోనే విశాఖ నగరంలో గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతోందని సీఎం వెల్లడించారు. త్వరలో అమరావతి నుంచి హజ్ యాత్రకు మక్కా వెళ్లే వారికోసం ప్రత్యేక విమాన సర్వీసును ప్రారంభిస్తామని తెలిపారు. మరోవైపు లులూలాంటి అంతర్జాతీయ షాపింగ్ మాల్ బ్రాండ్ విశాఖ, విజయవాడలో మాల్స్‌ను ఏర్పాటు చేస్తోందని. త్వరలో అమరావతిలోనూ ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు, యూఏఈ ఆర్థిక పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌఖ్ అల్ మర్రి సమక్షంలో ఏపీ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు, యూఏఈ ఇన్వెస్టోపియా సంస్థలు పెట్టుబడులకు సంబంధించిన అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ సదస్సులో ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ కె విజయానంద్, సీఐఐ ప్రెసిడెంట్ ఆర్.ముకుందన్, లూలూ ఇంటర్నేషనల్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ యూసుఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం పెట్టుబడులకు సంబంధించి సీఎం చంద్రబాబు, యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ తౌఖ్ అల్ మర్రి మధ్య ద్వైపాక్షి చర్చలు జరిగాయి.



# ప్రకాశిస్తున్న విశాఖ!

- నగరానికి మరికొన్ని ప్రతిష్ఠాత్మక సంస్థలు
- రూ.20 వేల కోట్ల పెట్టుబడులకు 9వ ఎస్ఐపీబీలో ఆమోదం
- 4 కంపెనీల ద్వారా 50 వేల మందికి ఉపాధి, ఉద్యోగాలు
- విశాఖ గ్రాఫ్ దూసుకుపోతోందంటూ నారా లోకేష్ వ్యాఖ్య
- భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు విశాఖ మాస్టర్ ప్లాన్
- మౌలిక వసతులకు లోటు లేకుండా ప్రణాళికలు
- అధికార యంత్రాంగానికి సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- రూ.16,466 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు సిఫీ ఓకే



అమరావతి (చైతన్య రథం): ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్... మంత్రివర్గ సహచరులతో కలిసి పెట్టుబడుల కోసం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించడంలో మరో అడుగు ముందుకుపడింది. రాష్ట్రానికి కొత్తగా మరో 4 కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ప్రతిష్ఠాత్మక సంస్థలైన సిఫీ, సత్వా, బీబీఎం, ఏఎన్ఎస్ఆర్ సంస్థలు రూ.20,216 కోట్ల పెట్టుబడులకు ముందుకు రాగా... ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సందర్భంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్ ... సమావేశంలో ఆయా పెట్టుబడుల గురించి వివరించారు. ప్రతిష్ఠాత్మక సంస్థల రాకతో విశాఖ ఖ్యాతి మరింతగా పెరుగుతుందన్నారు. ఈ పెట్టుబడులపై ఆయా సంస్థలతో జరిపిన చర్చలు, వాటి స్థితిగతులు, బలాబలాలను వెల్లడించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ... భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలన్నారు. విశాఖలో భూమి లభ్యత తక్కువగా ఉందని... ఇప్పటికే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ సహా అనేక సంస్థలకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో విశాఖకు వచ్చే సంస్థలకు అనువైన భూమిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతుల సమస్యలు రాకుండా ప్రణాళికలు అమలు చేయాలని సీఎం ఆదేశించారు. పూణె, బెంగుళూరువంటి పట్టణాల్లో ట్రాఫిక్, మౌలిక సదుపాయాల సమస్యలను ఈ సందర్భంగా అధికారులు ప్రస్తావించగా... అటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విమానాశ్రయం- రైలు కనెక్టివిటీ, హైవే రోడ్లు, మెట్రోవంటి వాటిపై ముందస్తు ప్రణాళికలతో అధికారులు పనిచేయాలన్నారు. పూణె, బెంగుళూరు వంటి చోట్ల నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన దగ్గర తలెత్తకుండా చూడాలన్నారు. కంపెనీలను ఏర్పాటు చేయడంతో పాటు సామాన్య ప్రజలు ఆయా ప్రాంతాల్లో నివసించడానికి అవసరమైన ఎకో సిస్టం కూడా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ప్రణాళికలు అమలు చేయాలని సీఎం సూచించారు.

**వివిధ కంపెనీల పెట్టుబడుల వివరాలు:**

1. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్.. విశాఖపట్నంలో మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 200 మందికి ఉపాధి లభించనుంది. రెండో దశలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి.
2. సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం- మధురవాడలో రూ.1,500 కోట్ల పెట్టుబడులు పెడుతుండగా, 25,000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి.
3. బీబీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం -ఎండాడలో రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 15,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయి.
4. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం- మధురవాడలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తద్వారా 10,000 ఉద్యోగావకాశాలు వస్తాయి.

**సిఫీ:**

సిఫీ టెక్నాలజీస్ ప్రముఖ ఐటీ కంపెనీలలో ఒకటి. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీకి సంబంధించి సొల్యూషన్స్, సర్వీసెస్ ప్రొవైడర్‌గా పనిచేస్తుంది. సిఫీ టెక్నాలజీస్ లిమిటెడ్ రూ.3,621 కోట్ల టర్నోవర్. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ రూ.1,114 కోట్ల టర్నోవర్ కలిగివుంది. రెండు ప్రాజెక్టులుగా వివిధ దశల్లో ఏపీలో తమ సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది.

**సత్వా:**

సత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రెసిడెన్షియల్, కమర్షియల్ ఐటీ,ఐటీఈఎస్ పార్కులకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో అనుభవముంది. ప్రస్తుతం 8నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న సత్వా... 80 మిలియన్ చదరపు అడుగుల మేర కార్యాలయ సముదాయాలను నిర్మిస్తోంది.

**బీబీఎం:**

కపిల్ గ్రూపునకు చెందిన బీబీఎం ఎనర్జీ, రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విశాఖలో మినీ స్మార్ట్ టెక్ సిటీ ఏర్పాటు చేయనుంది. గ్రేడ్ ఏ ప్లస్ ఆఫీస్ స్పేస్, కోవర్కింగ్ స్పేస్, ఎంప్లాయీ రెసిడెన్సెస్ వంటివి ఏర్పాటు చేయనుంది. కపిల్ గ్రూపు సంస్థకు గతంలో ఫైనాన్సియల్ సర్వీసెస్, స్టార్ హోటల్స్, ఐటీ పార్క్స్ నిర్మాణంలో అనుభవం ఉంది.

**ఏఎన్ఎస్ఆర్:**

ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డిజైనింగ్, ఎస్టాబ్లిషింగ్, జీసీసీ ఆపరేటింగ్‌లో మార్కెట్ లీడర్‌గా ఉంది. ఇండియాతో సహా పోలాండ్, యూఏఈలో కూడా కార్యకలాపాలు సాగిస్తోంది. లక్షా 50 వేలమంది ఉద్యోగులతో ఉన్న 12 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ సముదాయం కలిగిఉంది.

**113 ప్రాజెక్టులు, రూ.5,94,454 కోట్ల పెట్టుబడులు:**

కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 113 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగలో 11, ఐటీలో 11, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టుబడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,94,454 కోట్ల విలువైన పెట్టుబడులు వస్తున్నాయి. అలాగే 5,56,568 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి.

# నిజమైన యూత్ ఐకాన్ మంత్రి లోకేష్

- టెక్నాలజీపై ఆయన లోతైన అవగాహన స్ఫూర్తిదాయకం
- ఆయనతో ఫైర్‌సైడ్ చాట్ గొప్ప అనుభూతి
- ఏపీని టెక్నాలజీ, ఏఐ హబ్‌గా మార్చేందుకు అవిశ్రాంత కృషి
- జీ 42 ఇండియా సీఈఓ మనుకుమార్ జైన్ ప్రశంసలు

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఐటీ మంత్రి నారా లోకేష్‌తో సమావేశమై చర్చలు జరపటం గొప్ప అనుభూతిని ఇచ్చిందని జీ 42 ఇండియా సీఈఓ మనుకుమార్ జైన్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇన్వెస్టోపియా గ్లోబల్ - ఆంధ్రప్రదేశ్ సదస్సులో భాగంగా ఫైర్‌సైడ్ చాట్‌లో మంత్రి లోకేష్‌తో భవిష్యత్ టెక్నాలజీలు.. ఏఐ, డేటా సెంటర్లు, సూపర్ కంప్యూటర్ల గురించి చాలా ఉత్తేజకరమైన, ఫలవంతమైన సంభాషణ జరిగిందన్నారు. ప్రజా జీవితాలపై ప్రభావం చూపేలా అత్యాధునిక సాంకేతికతను భారీ స్థాయిలో వినియోగంలోకి తేవటంపై తాము చర్చించామన్నారు. లోకేష్ ఆలోచనల్లో స్పష్టత, టెక్నాలజీపై లోతైన అవగాహన నిజంగా స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. ఆయన గత పదేళ్లకు పైగా నాకు మంచి మిత్రుడిగా, మార్గదర్శిగా ఉన్నారు. ఆయన 2015లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్‌ఫోన్ ఫ్యాక్టరీని స్థాపించేలా నన్ను ఒప్పించారు. ఆ నిర్ణయం గొప్ప మార్పు తీసుకొచ్చింది. ఏపీని టెక్నాలజీ, ఏఐలకు ప్రధాన కేంద్రంగా మార్చేందుకు అవిశ్రాంతంగా శ్రమిస్తూ.. మంత్రి లోకేష్ నేడు నిజమైన యూత్ ఐకాన్‌గా ఆవిర్భవించారని ఎక్స్ వేదికగా మను జైన్ కొనియాడారు.





# అప్రమత్తతతోనే అందరికీ ఆరోగ్యం

- ముందు జాగ్రత్త చర్యలతో వ్యాధులకు దూరం
- ఆరోగ్య పరిరక్షణపై అవగాహనతో వైద్య ఖర్చుల నియంత్రణ
- యోగాతో అద్భుత ఫలితాలు.. యోగాధ్యయన పరిషత్ పునరుద్ధరణ
- అవసరం లేకున్నా సిజేరియన్లు సరికాదు....
- సాధారణ ప్రసవాలను మరింత ప్రోత్సహించాలి
- ఐపీఎంలో 150 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్
- వైద్యారోగ్య సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం



అమరావతి (చైతన్య రథం): మెరుగైన వైద్య సేవలందించడమే కాదు... ప్రజలు వ్యాధులబారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. ఈమేరకు ప్రజల ఆహారపు అలవాట్లు మొదలుకుని... ఆర్గానిక్ ఉత్పత్తులు వినియోగించడం వరకు కార్యాచరణ అమలు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. బుధవారం సచివాలయంలో వైద్యారోగ్యశాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ పనితీరు.. టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు, మెడికల్ కాలేజీల నిర్మాణంవంటి అంశాలపై సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'భవిష్యత్తులో వైద్య ఖర్చులనేవి ప్రజలకు భరించలేని ఆర్థిక భారంగా మారే ప్రమాదం ఉందని... ఈ భారం తగ్గేలా చేయాలంటే ఆరోగ్యం మీద ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడంతో పాటు.. ఆహారపు అలవాట్లల్లో తీసుకురావాల్సిన మార్పులపైనా ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఉన్న ఆహరపు అలవాట్లను కొనసాగిస్తే.. క్యాన్సర్‌వంటి ప్రాణాంతక జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది. పురుగు మందులు వినియోగించని ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవాలి. ఈ దిశగా రైతులు, ప్రజలను చైతన్యం చేయాలి. ఈమేరకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేయాలి' అన్నారు. అప్రమత్తత, ముందు జాగ్రత్త చర్యలతో అందరికీ ఆరోగ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. తగు జాగ్రత్తలతో వ్యాధుల నియంత్రణ చేపట్టాలన్నారు. ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గాలంటే ఆరోగ్య పరిరక్షణ అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు.

## విస్తృతంగా వైద్య పరీక్షలు నిర్వహించాలి:

'టాటా ట్రస్ట్-గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో చేపడుతున్న డిజిటల్ నెర్వ్ సెంటర్లు ప్రజారోగ్యంపై ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తాయి. ఇప్పటికే కుప్పంలో పైలెట్ ప్రాజెక్టుగా టాటా డిజిటల్ నెర్వ్ సెంటరును ప్రారంభించాం. వచ్చే ఏడాది జనవరిలో చిత్తూరు జిల్లావ్యాప్తంగా టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్లను ప్రారంభించబోతున్నాం. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వచ్చే ఏడాది చివరికి ప్రారంభించబోతున్నాం. దీనికోసం జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేసుకోవాలి. ఈ సెంటర్లను సమర్థవంతంగా నడపగలిగితే.. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చు. తక్కువ ఖర్చులో ఎక్కువ వైద్య సేవలు అందించే లక్ష్యంతో డిజిటల్ నెర్వ్ సెంటర్లు పని చేస్తున్నాయి. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు ఎలా అందించవ్చనే అంశాలపై అధ్యయనం చేయండి. హ్యాకథాన్లు నిర్వహించండి. వీలైనన్ని వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా ఉన్న రోగాలను ముందుగానే గుర్తించవచ్చు. ప్రతి మూడు నెలలు, ఆరు నెలలు, ఏడాదికోసారి వైద్య పరీక్షలు నిర్వహిస్తే ప్రజల అనారోగ్యం బారిన పడకుండా చర్యలు తీసుకోవచ్చు. తిరుపతి, విజయవాడ, విశాఖవంటి నగరాల్లోని సిటీ డయాగ్నస్టిక్ సెంటర్లల్లో సేవలు పేదలకు అందుబాటులోకి తీసుకురావాలి. సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కానింగ్‌వంటి వాటికి ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్లల్లో భారీగా వసూలు చేస్తారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే సిటీ డయాగ్నస్టిక్ సెంటర్ల ద్వారా పేదలకు వివిధ వైద్య పరీక్షలను అందుబాటులోకి తేవాలి. పేదలతోపాటు.. ఇతరులకు కూడా తక్కువ వ్యయంతో డయాగ్నోస్టిక్ సేవలు అందించేలా చూడాలి" అని చంద్రబాబు సూచించారు.

## 'యోగాధ్యాయన పరిషత్' పునరుద్ధరణ:

'గతంలో ఉన్న యోగధ్యాయన పరిషత్తును పునరుద్ధరించండి. దీని కోసం ఓ సొసైటీని ఏర్పాటు చేయాలి. యోగాను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు.. నేచురోపతి, హెూమియో, ఆయుర్వేదం, యూనానివంటి సంప్రదాయ వైద్య పద్ధతులను యాక్టివేట్ చేయాలి. యోగధ్యాయన పరిషత్ కోసం అవసరమైన సిబ్బందిని మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా నియమించుకోవాలి. యోగాధ్యాయన పరిషత్ ఏర్పాటు చేయడమే కాకుండా.. యోగావల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించేందుకు చర్యలు తీసుకోవాలి. ఇటీవల కాలంలో అవసరం ఉన్నా.. లేకున్నా.. సిజేరియన్ల ద్వారా కాన్పులు చేస్తున్నారు. యోగా చేస్తే ఎలాంటి ఆపరేషన్లు లేకుండానే సాధారణ ప్రసవాలకు అవకాశం ఉంటుంది. ఆఫ్ లైన్, ఆన్ లైన్ల ద్వారా యోగా శిక్షణ ఇచ్చేలా చూడాలి. యోగా ధ్యానం వంటివి ప్రతి ఒక్కరి జీవితంలో భాగమయ్యేలా చూడాలి. యోగా డే రోజున డిక్లరేషన్ ప్రకటించాం. ప్రకటనలతో సరిపెట్టకుండా.. ఆచరణలో పెట్టాలి' అని సీఎం చెప్పారు.

## పిల్లల్లో పోషకాహార లోపాలు గుర్తించాలి:

'చిన్న పిల్లల్లో పోషకాహర లోపాలను ముందుగానే గుర్తించేలా చూడాలి. దీనికోసం కేర్ అండ్ గ్రో పాలసీని సమర్థవంతంగా అమలు చేయాలి. చిన్నప్పుడే పిల్లల్లో లోపాలను గుర్తిస్తే వారు పెరిగి పెద్దవాళ్లయ్యాక ఇబ్బందులు ఉండవు. వైద్యరంగంలో టెక్నాలజీ వినియోగంపై ఇప్పటికే గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో పని చేస్తున్నాం. దీంతోపాటు.. ఐఐటీ చెన్నైవంటి వారి సేవలను కూడా ఉపయోగించుకోవాలి. ఈ మేరకు నిపుణులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ.. టెక్నాలజీ పరంగా ఆయా సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. అధికారులు కానీ.. వైద్య నిపుణులుకానీ క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తే మరింత మంచి ఫలితాలుంటాయి. ప్రజల హెల్త్ డేటా అందుబాటులో ఉంటే.. వారిని ఎప్పటికప్పుడు చైతన్యవంతులను చేయవచ్చు. ఇక ప్రతి నియోజకవర్గంలో వైద్యసేవలు అందుబాటులో ఉండేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలి. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి ఉండాలనే ప్రభుత్వ పాలసీని పక్కాగా అమలు చేసేలా చూడాలి. ఇక గిరిజన ప్రాంతాల్లో ఉన్న వారికి వైద్య సేవలు అందించే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వాస్పత్రులను తీర్చిదిద్దాలి. ఈమేరకు అవసరమైతే ఔట్ సోర్సింగ్ సేవలు తీసుకోవాలి. మెడికల్ కాలేజీల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో డీమ్డ్ యూనివర్శిటీల ఏర్పాటు చేసే అంశంపై దృష్టి సారించాలి" అని చంద్రబాబు చెప్పారు.

## 150 పోస్టులకు గ్రీన్ సిగ్నల్:

'ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్' డైరెక్టరేట్‌లో పోస్టులను భర్తీ చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సీఎంను కోరారు. 723 పోస్టులకుగానూ.. కేవలం 143మంది మాత్రమే ఉన్నారని మంత్రి చెప్పడంతో ముందుగా 150 పోస్టులను భర్తీ చేసేలా ప్రక్రియను చేపట్టాలని సీఎం ఆదేశించారు. అలాగే విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన విద్యార్థులకు రిజిస్ట్రేషన్లు చేసే అంశంపై ఉన్న సమస్యను పరిష్కరించాలని మంత్రి సత్యకుమార్‌కు సూచించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వైద్య విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పాలని ముఖ్యమంత్రి చెప్పారు. సమీక్షలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, టాటా ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

---

# పవన్‌కు అభినందనలు

అమరావతి (చైతన్య రథం): పవన్ కళ్యాణ్ అభిమానులు, ప్రేక్షకులు ఎన్నాళ్ళుగానో ఎదురుచూస్తున్న హరిహర వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఏమేరకు ఎక్స్ వేదికపై దపోస్టు పెడుతూ "ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్... చారిత్రాత్మక కథాంశంతో రూపొందించిన చిత్రంలో తొలిసారి నటించిన 'హరిహర వీరమల్లు' సూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నాను.
ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూనే... సమయాన్ని సర్దుబాటు చేసుకుని నటించిన సినిమా అన్ని వర్గాలను ఆకట్టుకోవాలని ఆకాంక్షిస్తున్నా" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# పవనన్న సినిమా అద్భుత విజయం సాధించాలి

**- మంత్రి లోకేష్ శుభాకాంక్షలు**




అమరావతి (చైతన్యరథం): పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన హరిహర వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా విద&, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మా పవన్ అన్న సినిమా హరిహర వీరమల్లు విడుదల సందర్భంగా సినిమా నిర్మాణంలో పాలుపంచుకున్న బృందానికి అభినందనలు. పవర్ స్టార్ అభిమానుల్లాగే నేనూ సినిమా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నాను. పవనన్న, ఆయన సినిమాలు, ఆయన స్వాగ్ నాకు చాలా చాలా ఇష్టం. పవర్ స్టార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో 'హరిహర వీరమల్లు' అద్భుత విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.

# సీఎంను కలిసిన సునీత

అమరావతి (చైతన్య రథం): ఏపీ సీఎం చంద్రబాబును మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత కలిశారు. సచివాలయానికి వెళ్లిన ఆమె.. సీఎంతో సమావేశమయ్యారు. వివేకా హత్య కేసులో తనకు న్యాయం జరిగేలా చూడాలని సునీత ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు.

# ఎంపీ బస్తిపాటికి మంత్రి లోకేష్ పరామర్శ

అమరావతి (చైతన్యరథం): కర్నూలు ఎంపీ బస్తీపాటి నాగరాజును రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఫోన్‌లో పరామర్శించారు. టెన్నిస్ ఆడుతూ కిందపడి గాయపడిన నాగరాజు ఆరోగ్య పరిస్థితిని మంత్రి వాకబు చేశారు. నాగరాజు త్వరగా కోలుకోవాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

# డేటా విప్లవంతో అపార అవకాశాలు






- సమర్థవంతంగా అందిపుచ్చుకుంటాం
- పరిపాలనలో ఏఐ వినియోగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు
- ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ కోర్సులతో కరిక్యులమ్‌లో మార్పులు
- డిజిటల్ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి యుఏఈ సహకారం తీసుకుంటాం
- ఇన్వెస్టోపియా - ఆంధ్రప్రదేశ్ సదస్సులో మంత్రి నారా లోకేష్

విజయవాడ (చైతన్యరథం): డేటా విప్లవం ద్వారా అంతర్జాతీయంగా వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో నిలుస్తోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. విజయవాడ నోవాటెల్ హొటల్‌లో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యాన బుధవారం జరిగిన ఇన్వెస్టోపియా గ్లోబల్-ఆంధ్ర ప్రదేశ్ సదస్సులో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐ, డేటా సెంటర్లపై జరిగిన చర్చలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... సౌత్ ఆసియాలోనే తొలి 152 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ ఏపీ రాజధాని అమరావతిలో వచ్చే జనవరిలో ఆవిష్కృతం కాబోతోందన్నారు. ఇది యావత్ ఎకో సిస్టమ్‌ను మార్చబోతోంది. విశాఖపట్నం డేటా సిటీగా అభివృద్ధి చెందుతోంది. అంతర్జాతీయంగా పలు ప్రఖ్యాత సంస్థలు విశాఖలో తమ డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయి.

ఇప్పటివరకు సాంప్రదాయ విద్యావిధానం కొనసాగుతున్న నేపథ్యంలో ఏఐ వంటి అధునాతన సాంకేతికతకు ట్రాన్సఫార్మేషన్ కష్టతరమైన పనే. అందుకే అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యలో ఏఐ స్కిల్ డెవలప్ ప్రోగ్రామ్‌లను ప్రవేశపెడుతున్నాం. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి పాఠ్యాంశాలతో కరిక్యులమ్‌లో సమూల మార్పులు తెస్తున్నాం.

రోజువారీ పరిపాలనలో ఏఐ వినియోగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నది మా ప్రభుత్వ లక్ష్యం. పాదయాత్ర సమయంలో ప్రజలు సాధారణ ల్యాండ్ రికార్డుల కోసం ఇబ్బందులు పడటం నేరుగా గమనించాను. అందుకోసం ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏఐ వినియోగం ద్వారా ప్రజలకు సులభతరమైన పౌరసేవలు అందించడంపై దృష్టి సారించాం. మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టి 600రకాల పౌరసేవలను ప్రజలకు వేగవంతంగా అందిస్తున్నాం. ఇందుకోసం వివిధ ప్రభుత్వ శాఖలను అనుసంధానిస్తూ అతి పెద్ద బ్యాక్‌ఎండ్ డేటా లేక్‌ను తయారుచేశామని మంత్రి లోకేష్ వివరించారు.

## యుఏఈ ఆదర్శంగా..

ఏఐ సాంకేతితను అందిపుచ్చుకోవడంలో మేం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఏఈ)ని ఆదర్శంగా తీసుకుంటున్నాం. ప్రపంచంలో తొలిసారిగా ఏఐ మంత్రిత్వశాఖను ఏర్పాటుచేసిన దేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో ఏఐ సాంకేతికతను యుఏఈ వినియోగిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కారణంగా ఉద్యోగావకాశాలు కోల్పోతామన్న కొందరి వాదనతో నేను ఏకీభవించను. ప్రతి పారిశ్రామిక విప్లవం కొత్త ఉద్యోగాలు సృష్టిస్తుందని నేను నమ్ముతాను. రాబోయే రోజుల్లో ఆంధ్ర ప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఆవిర్భవించబోతోంది. జీ టు జీ కొలాబరేషన్ లో భాగంగా యుఎఈ - ఆంధ్రప్రదేశ్ పరస్పర సహకారం ద్వారా డిజిటల్ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేయాలని మేం భావిస్తున్నాం. ఏఐ, డేటా సెంటర్లు, డిజిటల్ ఆవిష్కరణలు, స్మార్ట్ గవర్నెన్స్ ద్వారా ఆర్థిక వృద్ధిని ముందుకు నడిపించేమార్గాలను అన్వేషిస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఫైర్‌సైడ్ చాట్‌లో తనకు ఇష్టమైన ఏఐ అప్లికేషన్ చాట్ జీపీటీ అని లోకేష్ చెప్పారు. ఈ కార్యక్రమానికి జీ42 ఇండియా సీఈఓ మనుజైన్ హాజరుకాగా, ప్రైమస్ పార్టనర్స్ వైస్ ప్రెసిడెంట్ రక్ష శ్రద్ధ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా రెన్యువబుల్ ఎనర్జీ, ఇన్ ఫ్రా, డిజిటల్ గవర్నెన్స్, ఏఐ ఫస్ట్ యూనివర్సిటీ, జీనోమ్ సీక్వెన్సింగ్, క్వాంటమ్ వ్యాలీ,లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్ బిన్‌తక్ ఆల్‌మరితో మంత్రి లోకేష్ చర్చించారు. ఆయా రంగాల్లో పెట్టుబడులకు యూఏఈ తరపున సహకారం అందించాల్సిందిగా కోరారు. దీనికి అబ్దుల్ బిన్ స్పందిస్తూ యూఏఈ పర్యటనకు రావాల్సిందిగా మంత్రి లోకేష్‌ను ఆహ్వానించారు.





## మంత్రి లోకేష్ చొరవ..

# విశాఖకు పెట్టుబడుల వరద!

- మారనున్న సాగరనగర రూపురేఖలు
- 50వేల ఉద్యోగాలు కల్పించే 20,216 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం
- ఏడాది కాలంగా మంత్రి అవిశ్రాంత కృషి
- ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా ఐటీ, డేటా సెంటర్లు, జీసీసీలపై దృష్టి

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో విశాఖ మహానగర రూపురేఖలు మారబోతున్నాయి. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన 9వ ఎస్ఐపీబీ (స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు) సమావేశంలో ఐటి రంగంలో 20,216 కోట్ల పెట్టుబడులు, 50,600 ఉద్యోగాలు కల్పించే నాలుగు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. గత ఏడాది కాలంలో మంత్రి లోకేష్ చేస్తున్న కృషితో విశాఖ ఐటి హబ్‌గా రూపుదిద్దుకోనుంది. ఇటీవల మంత్రి లోకేష్ బెంగళూరు పర్యటన సందర్భంగా 35వేల ఉద్యోగాలు కల్పించే రెండు ప్రముఖ సంస్థలతో ఒకేరోజు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఆ రెండు సంస్థలకు తాజాగా జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో పచ్చజెండా ఊపారు. ఆ రోజున ఎంఓయులు కుదుర్చుకున్న సత్వ డెవలపర్స్ సంస్థ విశాఖలోని మధురవాడలో రూ. 1500 కోట్ల పెట్టుబడులతో 25వేల ఉద్యోగాలు కల్పించ నుండగా, ఏఎన్ఎస్ఆర్ సంస్థ రూ. 1000 కోట్లతో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ని ఏర్పాటు చేయడం ద్వారా 10వేల మందికి ఉద్యోవగాశాలు కల్పించనుంది.



అదే విధంగా ఎస్ఐపీబీ ఆమోదించిన మరో ప్రముఖ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో డేటా సెంటర్‌పై మొదటిదశలో రూ. 1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీని ద్వారా 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ. 15,000 కోట్ల పెట్టుబడులు...400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఇదిలావుండగా విశాఖ ఎండాడలో బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ. 1250 కోట్లతో వరల్డ్ ట్రేడ్ సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. తాజా ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ఈ సంస్థ ద్వారా 15వేల మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.

ప్రఖ్యాత ఐటి సంస్థలైన టీసీఎస్ (12వేల ఉద్యోగాలు), కాగ్నిజెంట్ (రూ. 1583 కోట్ల పెట్టుబడి, 8వేల ఉద్యోగాలు) త్వరలో విశాఖ కేంద్రంగా తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. గత ఏడాది కాలంగా మంత్రి లోకేష్ అవిశ్రాంత కృషితో రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ), డేటాసెంటర్లపై లక్ష కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టేందుకు, 95 ప్రముఖ సంస్థలు ముందుకు వచ్చాయి. గత ఏడాది నవంబర్‌లో లోకేష్ చేసిన పెట్టుబడుల యాత్ర, జనవరిలో దావోస్ వేదికగా వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో యువనేత జరిపిన చర్చలు ఫలవంతమై రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. అయిదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని సాకారం చేసేందుకు... పెట్టుబడులు, ఉపాధి కల్పన సబ్ కమిటీ చైర్మన్‌గా మంత్రి లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు సాకారమవుతున్నాయి.

# నమ్ముకున్న కార్యకర్తలకు ఐదేళ్లలో రూ.50 కోట్లు

**- సొంతనిధుల ద్వారా ఏటా రూ.10 కోట్లు**
**- 175 మందికి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి నారాయణ**
**- వెంట నడిచిన కార్యకర్తల రుణం తీర్చుకుంటానని ఉద్ఘాటన**
**- ఏ కష్టం వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉంటానని స్పష్టీకరణ**



నెల్లూరు సిటీ (చైతన్యరథం): పార్టీని నమ్ముకొని.. సార్వత్రిక ఎన్నికల్లో తన వెంట నడిచి పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. సొంత నిధుల నుండి కార్యకర్తల కోసం ఏటా రూ.10 కోట్లు లెక్కన 5 సంవత్సరాలకు రూ.50 కోట్లు ఇస్తానని మంత్రి నారాయణ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా కార్యకర్తల బుధవారం 175 మందికి రూ.45 లక్షలు రూపాయల చెక్కులను సతీమణి రమాదేవితో కలిసి గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి నారాయణ అందజేశారు..

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. నగర సమగ్రాభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఎండ్ టు ఎండ్ రోడ్ల పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. స్వీపింగ్ మిషన్‌లతోనే ఇకపై రోడ్లు శుభ్రం చేస్తామన్నారు. 28 స్వీపింగ్ మిషన్‌లను కార్పొరేషన్‌కి ఇచ్చామన్నారు. నెల్లూరు నగరంతో 5 వేల మందికి ఇంటిపట్టాలు ఇప్పించాలన్నదే తన లక్ష్యం అని తెలిపారు. మంచినీటి ప్రాజెక్టుకు రూ.120 కోట్లు మంజూరు అయ్యాయని, డిసెంబర్ కల్లా సంగం బ్యారేజ్ నుంచి ప్రతీ ఇంటికీ మంచినీటి కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. డ్రైన్ల మరమ్మత్తులు, కొత్తడ్రైన్ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయన్నారు. రూ.50 కోట్లతో ప్రధాన కాలువల రివిట్‌మెంట్ పనులు ప్రారంభిస్తున్నామని, అభివృద్ధి పనుల్లో ఆక్రమణ దారులకు ఎవరూ వత్తాసు పలకొద్దని మంత్రి కోరారు. వైసీపీ అసమర్థ పాలన కారణంగా ఖజానా ఖాళీ అయినా అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని మంత్రి తెలిపారు.

అనంతరం మంత్రి సతీమణి పొంగూరు రమాదేవి మాట్లాడారు. మంత్రి నారాయణ మాటల మనిషి కాదని..చేసింది చెప్పుకొనే వ్యక్తి కూడా కాదని.. అనుకున్న పనిచేసి చూపిస్తారన్నారు. విమర్శలను అభివృద్ధితో తిప్పికొడతారని, ఏపీకి 5 స్వచ్ఛ అవార్డులు సాధించిన ఘనత మంత్రి నారాయణకే దక్కుతుందన్నారు.

నారాయణ హాస్పిటల్స్‌లో చికిత్స కోసం వచ్చే కార్యకర్తలకి అండగా నిలుస్తున్నారన్నారు. వీఆర్‌సీని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దారని, భవిష్యత్తులో మరిన్ని స్కూల్స్‌ని అదే తరహాలో ఆధునీకరించబోతున్నారని ఆమె తెలిపారు. పార్కులను ఆధునీకరించి అన్ని హంగులతో సిద్ధం చేస్తున్నారన్నారు.

అనంతరం మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ మాట్లాడుతూ మంత్రి నారాయణ అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే నారాయణ అన్నారు. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో నారాయణ లాంటి నేతను ఇప్పటివరకు చూడలేదన్నారు. ఏడాదికి రూ.10 కోట్ల సొంతనిధులతో నారాయణ దంపతులు కార్యకర్తలకు సహాయం అందిస్తున్నారని, ఆయనకు 2029 ఎన్నికల్లో లక్ష మెజారిటీ ఇచ్చి కృతజ్ఞత తెలుపుదామన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, కార్పొరేటర్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, డివిజన్ ప్రెసిడెంట్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు .

# విద్యుత్ సమస్యలు రానివ్వం



- **అవసరమైతే అదనపు సిబ్బందిని నియమిస్తాం**
- **అన్నదాతలందరికీ వ్యవసాయ కనెక్షన్ల మంజూరు**
- **సూర్యఘర్, కుసుమ్ పనులను వేగవంతం చేయాలి**
- **విద్యుత్ అధికారులతో సమీక్షలో మంత్రి గొట్టిపాటి**

రాజమండ్రి(చైతన్యరథం): రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు విద్యుత్ సరఫ రాల్లో ఇబ్బందులు లేకుండా చూడటమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యఉద్దేశమని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టంచేశారు. తూర్పుగోదావరి జిల్లా కేంద్రం రాజ మహేంద్రవరంలో బుధవారం విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పలు అంశాలపై చర్చించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో జరుగుతున్న పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పనులు, ఆర్డీఎస్ఎస్ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో సూర్యఘర్, కుసుమ్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అన్నదాతలందరికీ వ్యవసాయ కనెక్షన్లను మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సమీక్ష సమావేశం అనంతరం మంత్రి గొట్టిపాటి మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ అంతరాయాలు, లో ఓల్టేజ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. రాజమండ్రి వేదికగా రాబోయే గోదావరి పుష్కరాలకు విద్యుత్ అధికారులు ఇప్పటి నుంచి సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

**విద్యుత్ శాఖపై అపోహలు సృష్టిస్తున్నారు**

ఐదేళ్ల గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ శాఖను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. విద్యుత్‌శాఖపై కొందరు అపోహలు సృష్టించి గందరగోళం చేస్తున్నారని మండి పడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 75,000 వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చామని తెలిపారు.రైతులపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. విద్యుత్ ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అవసరమైతే అదనపు సిబ్బందిని కూడా నియమిస్తామని స్పష్టం చేశారు. పారిశ్రామిక, వ్యాపార ప్రాంతాల్లో వచ్చిన ఫిర్యాదులు, సమస్యలపై వెంటనే తనిఖీలు చేసి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పశాంతి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణతో పాటు విద్యుత ఎస్ఈ కె.తిలక్‌కుమార్, ఇతర విద్యుత్ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# హింసను రెచ్చగొడుతున్న వైసీపీ నేతలు

- **కూటమి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు**
- **ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు**
- **కల్తీ మద్యంతో పేదల ప్రాణాలు తీసిన జగన్**
- **మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



పామర్రు (చైతన్యరథం): రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అంతం చేస్తే, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ.. జగన్ అండ్ కో విష సంస్కృతిని రాష్ట్రమంతా వ్యాపింపచేస్తు న్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ధ్వజమెత్తారు. బుధవారం నాడు కృష్ణా జిల్లా పామర్రులో సుపరిపాలనలో తొలి అడుగు కార్య క్రమంలో మంత్రి డా.స్వామి పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి డా. స్వామి మాట్లాడుతూ... తలలు నరికితే తప్పేంటని అధినేత జగన్ అంటుంటే.. చీకట్లో కన్నుకొట్టే లోపు వేసేయండని ఆ పార్టీ మాజీ మంత్రులు అంటున్నారని తప్పుబట్టారు. గొర్రెల తలల మాదిరి.. ప్రజల తలకాయలు నరికితే తప్పేంటని జగన్ అంటున్నారు. మహిళా ఎమ్మెల్యేను అవమానించినా తప్పు లేదంటారు. తప్పు చేసిన నేతలను పోలీసులు అరెస్ట్ చేస్తే ఏదో నేరం జరిగినట్లుగా జగన్ మాట్లాడుతున్నారు. మా ప్రభుత్వం ఎవరిపైనా కక్ష సాధింపులకు పాల్పడడం లేదు. తప్పు చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నాం. కూటమి ప్రభుత్వం ప్రజా స్వామ్యాన్ని గౌరవించబట్టే వైసీపీ నేతలు స్వేచ్ఛగా తిరుగుతున్నారు. వైసీపీ పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నాం. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. వైసీపీ పాలనలో కమీషన్ల కక్కుర్తితో నాసిరకం మద్యంతో జగన్ పేదల ప్రాణాలు తీశారు. కల్తీ మద్యంతో మహిళల తాళిబొట్లు తెంచిన పాపం జగన్‌ది కాదా? ఐదేళ్ల పాలనలో సొంత నియోజకవర్గం పులివెందులకు సైతం జగన్ చేసిందేమీ లేదు. నేడు కూటమి ప్రభుత్వంలో పులివెందుల నియోజకవర్గంలో ఎస్సీ హాస్టళ్ల మరమ్మతులకు రూ. 8 కోట్లు ఇచ్చాం. పామర్రు నియోజకవర్గంలో రూ. 6 కోట్లతో 2 నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నాం. మొత్తంగా ఏడాదిలోనే ఎస్సీల అభివృద్ధికి రూ.300 కోట్లు ఇచ్చాం. ఎస్టీ, బీసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పాటుపడుతోంది. జగన్ తీరు మారకపోతే ఇప్పుడున్న 11 సీట్లలో వచ్చే ఎన్నికల్లో ఒకటి కూడా మిగలదని మంత్రి డా. స్వామి అన్నారు.

# వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

## ప్రభుత్వం రూ.10 లక్షల సాయం

*- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ*

అమరావతి(చైతన్యరథం): సముద్రంలో వేటకు వెళ్లి మృతి చెందిన మత్స్యకారుడికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. శ్రీకాకుళంజిల్లా గార మండలం బందరు వానిపేటకు చెందిన మత్స్యకారుడు బడి గజేంద్ర వేటకు వెళ్లి మృతి చెందడంతో ఆయన కుటుంబానికి రాష్ట్రవ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో ప్రభుత్వం రూ.10లక్షల పరిహారం ప్రకటించింది. ఈ పరిహారంలో ప్రభుత్వం నుంచి రూ.5లక్షలు, మత్స్యశాఖ నుంచి రూ.5లక్షలు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి సాయం మంజూరు చేయడంవల్ల మృతుడి కుటుంబానికి తక్షణ భరోసా లభించిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయి దుఃఖంలో ఉన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు తప్పనిసరిగా భద్రతా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మత్స్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.

# ఏఐతో బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ

- ఇందుకోసం త్వరలో యాప్ రూపకల్పన
- పీ-4 మోడల్‌తో అభివృద్ధికి హాస్టళ్ల దత్తత
- వచ్చే నెల 5లోగా అడ్మిషన్లు ముగించాలి
- ఆగస్టు 30లోగా మరుగుదొడ్లు పూర్తిచేయాలి
- అన్ని బీసీ హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు
- డీబీసీడబ్ల్యూవోలు రాత్రి బస చేయాల్సిందే
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత




విజయవాడ (చైతన్యరథం): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ చేపట్టనున్నామని, త్వరలోనే దీనికి సంబంధించిన యాప్ రూపొందించనున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏఐతో బీసీ హాస్టళ్ల జవాబుదారీ తనం మరింత పెరగనున్నట్లు వెల్లడించారు. వచ్చే నెల 30 లోగా హాస్టళ్లకు మంజూరైన మరుగుదొడ్లు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదరణ 3.0ద్వారా కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్‌లో బుధవారం ఆయా జిల్లాల బీసీ సంక్షేమ శాఖాధికా రులు, డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలతో నిర్వహించిన సమీక్షలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ముందుగా బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల నిర్వహణ తీరుతెన్నులను బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ బీసీ హాస్టళ్లలో అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నా రు. వచ్చే నెల ఐదో తేదీలోగా అడ్మిషన్లు పూర్తి చేయాలని స్పష్టంచేశారు. ముఖ ఆధారిత గుర్తింపు (ఫేషియల్ రికగ్నైషన్ బేస్డ్ అటెండెన్స్ సిస్టమ్ - ఎఫ్ఆర్ఎస్) ద్వారా విద్యార్థుల హాజరులో ఆటంకాలు ఏర్పడితే, ఉన్నతాధి కారుల దృష్టికి తీసు కొచ్చి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు.

***హాస్టళ్లలో రాత్రి బస చేయాల్సిందే..***

బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమి స్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగానే గత ప్రభుత్వం పెట్టిన డైట్ బిల్లుల బకాయిలు చెల్లించడమే కాకుండా ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. హాస్టళ్లలో హెచ్‌డబ్ల్యూవోలు రాత్రి సమయాల్లో తప్పనిసరిగా బసచేయాల్సిందేనని స్పష్టం చేశారు.

డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు తరచూ హాస్టళ్లను సందర్శించాలని, వీలైతే రాత్రి బస కూడా చేయాలని ఆదేశించా రు. ఇందుకు సంబంధించి టూర్ డైరీ రూపొందించాలని, ఆ డైరీని ప్రతినెలా ఐదో తేదీలోగా రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని తెలిపారు.

***వచ్చే నెల 30లోగా పనులు పూర్తి చేయాలి***

రాష్ట్రవ్యాప్తంగా బీసీ హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టామని వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.13 కోట్లు వెచ్చించిందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో పలు హాస్టళ్లలో మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ పనులు ఆగస్టు 30 నాటికి పూర్తి చేయా లని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు బిల్లులు అందజేయాలని, దీనివల్ల నిధులు త్వరితగతిన మంజూరు చేయడానికి అవకాశం కలు గుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నటు తెలిపారు.

***ఏఐతో హాస్టళ్ల పర్యవేక్షణ***

బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని, హాస్టళ్ల జవాబుదారీతనం మరింత పెంచేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ను వినియోగించనున్నట్లు తెలిపారు. ఏఐ ద్వారా మెనూ అమలు, పరిశుభ్రత పర్యవేక్షణ, విద్యార్థులు, సిబ్బంది హాజరు వంటి అంశాలను పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఏఐతో హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు భద్రతతో కూడిన విద్య అందించనున్నట్లు వెల్లడించారు.

***పీ-4తో హాస్టళ్ల దత్తత***

సీఎం చంద్రబాబు స్ఫూర్తితో బీసీ హాస్టళ్ల అభివృద్ధికి పీ4 మోడల్ అమలు చేయనున్నట్లు తెలిపారు. మార్గదర్శకులను గుర్తించి బీసీ హాస్టళ్లను దత్తత ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. హాస్టళ్లలో అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి తమవంతు సాయంగా ముందుకొచ్చే దాతలను గుర్తించాలని సూచించారు. దాతల ద్వారా సీఎస్ఆర్ నిధులు సేకరించాలన్నారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని డీబీసీడ బ్ల్యూఈవోలను, ఏబీసీడబ్ల్యూఈవోలను ఆదేశించారు.

***ఆధునిక పరికరాలతో 'ఆదరణ'***

కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాల అందజేసి వారి పెంచడానికి సీఎం చంద్రబాబు ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. లబ్ధిదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక పరికరాలను ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం రూ.1000కోట్లు మంజూరు చేసిందన్నారు. మహిళలకు అందజేస్తున్న ఉచిత కుట్టు శిక్షణ విజయవంతం కావడంపై సంతృప్తి వ్యక్తంచేశారు. త్వరలోనే మహిళలకు కుట్టు మిషన్లు అందజేయనున్నట్లు తెలిపారు. వారు తయారు చేసే దుస్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని బీసీ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ చంద్రశేఖర్‌రాజు, ఎంజేపీ స్కూళ్ల కార్యదర్శి మాధవీలత, 26జిల్లాలకు చెందిన డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు, ఎంజేపీ స్కూళ్ల కన్వీనర్లు, బీసీ కార్పొరేషన్ ఈడీలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నిరోధానికి ముందడుగు

- ఏపీలో ఆధునిక రేడియేషన్ పరికరాలు
- ఇచ్చేందుకు ఓఎన్‌జీసీ అంగీకారం
- కాకినాడ, గుంటూరు, కడపలో ఏర్పాటు
- కేంద్రమంత్రిని కలిసిన పెమ్మసాని, సానా



న్యూఢిల్లీ: కేంద్ర ఆరోగ్య సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర చమురు, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పూరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి క్యాన్సర్ వ్యాధిపై పోరాటంలో సహకారంగా ఓఎన్‌జీసీ సీఎస్ఆర్(కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్) నిధుల ద్వారా మూడు రేడియేషన్ మిషన్లను సమకూర్చే అంశంపై చర్చ జరగగా ఒక్కొక్కటి సుమారు రూ.16 కోట్లు విలువగల పరికరాలు అందించేందుకు ఓఎన్‌జీసీ అంగీకరించింది. మూడింటి విలువ మొత్తం విలువ సుమారు రూ.48 కోట్లు. ఈ అత్యాధునిక యంత్రా లను త్వరలో కాకినాడ, గుంటూరు, కడప జిల్లాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేయనున్నారు. ఈ పరికరాలు క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడం, అలాగే రేడియేషన్ చికిత్సలో కీల కంగా పనిచేస్తాయి. ఈ సందర్భంగా సానా సతీష్‌బాబు మాట్లాడు తూ ఇది కేవలం సాంకేతిక సహాయం కాదు..ప్రజల ప్రాణాలు నిలిపేందుకే క్యాన్సర్‌పై పోరాటానికి కేంద్రమంత్రుల సహకారం బలాన్ని ఇస్తుందన్నారు. ఓఎన్‌జీసీ యాజమాన్యం, కేంద్రమం త్రులు హర్దీప్‌సింగ్ పూరి, పెమ్మసాని చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## పొలాన్ని వైసీపీ నేతలకు ఎక్కించారు

**తహసీల్దారు అక్రమాలకు పాల్పడ్డారు - ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు**





మంగళగిరి (చైతన్యరథం): తమ పొలాన్ని వైసీపీ నేతలకు తహసీల్దారు అక్రమంగా ఎక్కించారని అనంతపురం జిల్లా గార్ల దిన్నెకు చెందిన ఎం.అనిల్‌కుమార్ ఫిర్యాదు చేశారు. దీనిపై విచా రించి తమకు న్యాయం చేయాలని అభ్యర్థించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల కార్యక్రమంలో అర్జీ ఇచ్చి సమస్య పరిష్కరించాలని కోరారు. అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ స్వామినాయుడు, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ వజ్జ బాబురావులు అర్జీలు స్వీకరించారు.

గత రెండేళ్ల నుంచి తన అన్న కనిపించడం లేదని స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చినా పట్టించుకోవడం లేదని అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలానికి చెందిన ఓబులేషు తెలిపారు. దయచేసి తన అన్న ఆచూకీ కనిపెట్టాలని అభ్యర్థించాడు.

తమ భూమిని గ్రామానికి చెందిన సావిత్రమ్మ, ఆదినారా యణరెడ్డిలు ఆక్రమించుకున్నారని శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూ రు మండలం మోరంపల్లి గ్రామానికి చెందిన వి.వెంకటరాయుడు ఫిర్యాదు చేశారు.



వారి నుంచి భూమిని విడిపించాలని అభ్యర్థించారు.

గత ప్రభుత్వంలో తన సొంత ఇంటి విషయంలో గ్రామ వైసీపీ నాయకుడు కలుగచేసుకుని అక్రమంగా ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించాడని నెల్లూరు జిల్లా కలిగిరి మండలానికి చెందిన ముల్లంగి హరి ఫిర్యాదు చేశారు. తనపై పెట్టిన అక్రమ కేసులు తొలగించాలని విజ్ఞప్తి చేశాడు.

తన ఇంటిపై దాడిచేసి తన ఇంట్లోని బంగారం, వెండి, నగదు తీసుకెళ్లిన వారిపై చర్యలు తీసుకోవాలని కర్నూలుకు చెందిన కె.శివకుమార్ ఫిర్యాదు చేశాడు.

# ఇంటింటికీ సంక్షేమం, వాడవాడలా అభివృద్ధి

- సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వంపై మంచి స్పందన
- ఓర్వలేక వైసీపీ నేతల తప్పుడు ఆరోపణలు
- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్




అమరావతి (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వ పనితీరుపై ప్రజల నుండి మంచి స్పందన వస్తోందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా దాదాపు తొమ్మిది నియోజకవర్గాల్లో పర్యటించానని, ఎక్కడికి వెళ్లినా ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలాగా వస్తున్నాయని, దాదాపు రూ.9 లక్షల కోట్ల మేర పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని తద్వారా 10 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసేందుకు రంగం సిద్ధం అయిందన్నారు. ఐటీ పరంగా ఇప్పటికే రూ.20 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తద్వారా 50 వేల ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయన్నారు. అయితే రాష్ట్రానికి ఇంత పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడంతో దిక్కుతోచని వైసీపీ నాయకులు వాటిని అడ్డుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి సుభాష్ ధ్వజమెత్తారు.

ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారుచేయాలనే లక్ష్యంతో ఎంఎస్ఎంఇ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. పీ-4 కార్యక్రమం ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆసరా కల్పిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.12 వందల కోట్లతో రాష్ట్రంలో రోడ్లను గంతల రహితంగా తీర్చిదిద్దామన్నారు.

తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా కుటుంబంలో చదువుకునే పిల్లలందరికీ ఆర్థిక సహాయాన్ని నేరుగా తల్లుల ఖాతాల్లోకి జమచేస్తున్నామన్నారు. ఎవరైనా తమకు అందలేదని ఫిర్యాదు చేసిన వెంటనే వారికి కూడా అందజేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు అందిస్తున్నామన్నారు. అమలాపురంలో కొందరు వ్యక్తులు ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురి వద్ద డబ్బులు తీసుకుని మోసగించిన సంఘటనకు సంబందించి తనపై బురద జల్లే విధంగా కొందరు ప్రయత్నిస్తున్నారని తప్పు పట్టారు. మోసగించిన వారు తన అనుచరులు కాదని, తప్పు చేసిన వారిని ఉపేక్షించాల్సిన అవసరం లేదని, వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో భాగంగా కేసులు కూడా నమోదు చేశారని మంత్రి తెలిపారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు మానుకొని అభివృద్ధి, సంక్షేమానికి సహకరించాలన్నారు. లేని పక్షంలో ఇప్పుడు 11 సీట్లు ఇచ్చిన ప్రజలు, తరువాతి ఎన్నికల్లో కనీసం ఒక్క సీటు కూడా ఇవ్వకుండా బుద్ధి చెబుతారని మంత్రి సుభాష్ హెచ్చరించారు.

# స్మార్ట్ మీటర్లపై కుట్రతో విషప్రచారం

- చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తాం
- సూర్యఘర్‌తో విద్యుత్ బిల్లులు తగ్గుతాయి
- మిగులు విద్యుత్‌ను ప్రభుత్వమే కొంటుంది
- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



రాజమండ్రి (చైతన్యరథం): స్మార్ట్ మీటర్లకు సంబంధించి కూటమి ప్రభుత్వంపై కొందరు కుట్రలు చేస్తున్నారని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. స్మార్ట్ మీటర్ల వినియోగంలో ఒకటి రెండు చోట్ల వచ్చిన చిన్న చిన్న సమస్యలతో గందరగోళం సృష్టిస్తున్నారు. వచ్చిన సమస్యలకు ప్రభుత్వమే బాధ్యత తీసుకుని పరిష్కరిస్తుందని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం తూర్పుగోదావరి జిల్లాలో మంత్రి పర్యటించారు. రాజానగరం, నిడదవోలు నియోజకవర్గాల్లోని వివిధ గ్రామాల్లో ప్రజలను కలిసి సంక్షేమ పథకాల ఫలాలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అర్హులై ఉండి సాంకేతిక కారణాలతో పథకాలు అందని వారి వివరాలను స్థానిక కేఎస్ఎస్ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి సహకరించాలని సూచిం చారు. ముందుగా పారిశ్రామిక, వ్యాపార అవసరాలకు వినియో గించిన తరువాత పబ్లిక్ వినియోగానికి స్మార్ట్ మీటర్లను వాడాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. 2014 నుంచి 19 వరకు మిగులు విద్యుత్‌తో అప్పగించామని స్పష్టం చేశారు. ఆ తరువాత అధికారం చేపట్టిన జగన్‌రెడ్డి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని గుర్తు చేశారు. విద్యుత్ వ్యవస్థను సర్వ నాశనం చేశారని మండిపడ్డారు. ప్రతి ఏడాదీ 6 నుంచి 8 శాతం విద్యుత్ వినియోగం పెరుగుతుందన్నారు. దీనికి తగిన విధంగా సబ్ స్టేషన్ల నిర్మాణం, కొత్త లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలకు విద్యుత్ అంతరాయాలు, లో ఓల్టేజ్ సమస్యలు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. సూర్యఘర్ పథకం ద్వారా ప్రజలు అత్యధిక లబ్ధి పొందవచ్చని వెల్లడించారు. ఈ పథకం ద్వారా ఒక్కొక్క నియోజకవర్గంలో 10 వేల మంది సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే వెసులు బాటు ఉందన్నారు. దీని ద్వారా విద్యుత్ బిల్లులు బాగా తగ్గిపోతా యని తెలిపారు. మిగులు విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. సీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులకు అంతరాయం లేని, లో ఓల్టేజ్ సమస్యలు లేని నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తామని చెప్పారు. రాజానగరం నియోజక వర్గ పరిధిలో కొందరు రైతులు తమ ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనానికి గురైన విషయాన్ని తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. వారికి వెంటనే ప్రత్యామ్నాయ ట్రాన్స్‌ఫార్మర్లు అందించాలని అధికారులకు ఆదేశా లు జారీ చేశామని తెలిపారు. సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ల సహా యంతో సిబ్బంది కొరతను అధిగమిస్తున్నామన్నారు. అవసరం అయితే సీఎం ఆదేశాలకు అనుగుణంగా నూతన సిబ్బంది నియా మక ప్రక్రియ చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలిఅడుగు.. ఇంటింటికీ టీడీపీ



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు, సెంట్రల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వర రావు ఆదేశాల మేరకు నగరంలోని 63 వ డివిజన్‌లోని బూత్ నెంబర్ 65లో పార్టీ నేతలు ఈ కార్యక్రమం నిర్వహించి ఇంటింటికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం పరిశీలకుడు దేవతోటి నాగరాజు, డివిజన్ ఇంచార్జ్ మోతుకూరు కాసిం, డివిజన్ అధ్యక్షుడు లబ్బ వైకుంఠం, సెక్రెటరీ కోలా శ్రీనివాసరావు, బూత్ ఇన్‌చార్జి కిషోర్ మెహర్, పెద్ది శ్రీను, జానీ, పైడి భవాని శంకర్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# ఐపీఎస్ అధికారి సంజయ్ ముందస్తు బెయిల్‌పై 49 పేజీల ఉత్తర్వులా

- హైకోర్టు తీర్పుపై సుప్రీం ఆశ్చర్యం

న్యూఢిల్లీ (చైతన్యరథం): అగ్నిమాపక శాఖ డీజీగా పని చేసినప్పుడు చేసిన అవినీతి వ్యవహారంలో నమోదైన కేసులో సీనియర్ ఐపీఎస్ అధికారి, సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌కు హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ తీర్పును చూసి సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. చాలా పేజీలున్న తీర్పును చూసి.. ముందస్తు బెయిల్‌పై పిటిషన్ వేస్తే.. అసుల కేసు మొత్తం విచారణ జరిపినట్లుగా ఉందని వ్యాఖ్యానించింది. ముందస్తు బెయిల్‌పై 49 పేజీలతో రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు ఇవ్వడంపై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ సమయంలోనే ఉన్నత న్యాయస్థానం మొత్తం కేసు విచారణ, మినీ ట్రయల్ జరిపినట్లు ఉందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అగ్నిమాపక దళం డీజీగా సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ దాఖలైన కేసులో ఏపీ హైకోర్టు గతంలో ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. దానిని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. అవినీతి జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్న వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా సంజయ్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చిందని ఏపీ ప్రభుత్వం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదించారు. 49 పేజీలతో ముందస్తు బెయిల్ తీర్పు ఇవ్వడాన్ని చూసి ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ..ఈ కేసులో అవినీతికి పాల్పడినట్లుగా సాక్ష్యాలు అయిన ఇన్వాయిస్‌లు, ఒప్పంద పత్రాలను సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను 30వ తేదీకి వాయిదా వేసింది.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధికి 'ఆదికర్మయోగి'

- అన్ని జిల్లాలో అమలుచేయడమే లక్ష్యం
- గ్రామ స్థాయి నుంచి మార్గదర్శక బృందాలు
- ఇది ప్రజాచైతన్య విప్లవాత్మక కార్యక్రమం
- స్త్రీ శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి



విజయవాడ (చైతన్యరథం): స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి బుధవారం ఆదికర్మయోగి కార్యక్ర మంపై సమీ క్షించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విప్లవాత్మక కార్యక్రమా న్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో ఉన్నామని అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసు కెళ్లేందుకు ప్రభుత్వం రూ.8.80 లక్షలు మంజూరు చేసింది. ఒక్కో మాస్టర్ ట్రైనర్‌కు రూ.5,500 చొప్పున సహాయం అందించాం. మొత్తం 40 మంది ఎంటీలు శిక్షణ పొందుతున్నారు. "గిరిజనుల సశక్తీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆదికర్మయోగి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేస్తాం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలోని ప్రజల అభిప్రాయాలను స్వీకరించి, వారి సమస్యలపై ప్రభుత్వంతో నేరుగా చర్చించే అవకా శాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధానంగా గిరిజన గ్రామాల అభివృద్ధి దిశగా ప్రజల్లో చైతన్యం పొందేందుకు రూపొందించబడినట్లు తెలిపారు. ప్రజల సమస్యలు, అవసరాలు ప్రభుత్వానికి తెలియజేసి, పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ఇది ముందడుగు అని వివరించారు. 2047 నాటికి సమగ్ర అభివృద్ధి మన లక్ష్యం. అందుకు తగిన విధంగా గ్రామ, మండల, జిల్లా , రాష్ట్రస్థాయిలలో మార్గదర్శక బృందాలను ఏర్పాటు చేస్తు న్నాం. మొదటిగా రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన 8 ఎస్ఎంటీలకు బెంగళూరులో శిక్షణ ఇచ్చాం. తరువాత వారు జిల్లాలకు ఎంపికైన అధికారులకు శిక్షణ ఇస్తున్నారు. అలాగే మండల స్థాయిలో అను భవం ఉన్న అధికారులను ఎంపిక చేసి వారి ద్వారా గ్రామ స్థాయి లో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఇది ఒక శిక్షణ మాత్రమే కాదు..ప్రజలలో నాయకత్వం, బాధ్యత, ప్రభుత్వంపై విశ్వాసం పెంపొందించే ఉద్యమంగా అభివ ర్ణించారు. గ్రామస్థాయిలో పనిచేస్తున్న ఏడబ్ల్యూడబ్ల్యూ, ఏఎన్ఎం, ఎస్‌హెచ్‌జీ, ఎన్జీవోలు ఇలా ప్రజలతో నిత్యం పనిచేసే వ్యక్తులంద రికీ ఈ కార్యక్రమం ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. 'ఆది కర్మయోగి' అనేది ఒక ప్రజా చైతన్య ప్రక్రియ. ఇది ప్రతి గిరిజన గ్రామానికి మార్గనిర్దేశం చేయగల నాయకత్వాన్ని అందించే పథ కం. మేము దీన్ని కేవలం శిక్షణ స్థాయిలో ఆపకుండా నిజంగా ప్రజల జీవనశైలిలో మార్పు తీసుకొచ్చేలా అమలు చేస్తామని తెలిపారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**● సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి**



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలో గోయ్యిపాక పంచాయతీలో రసాబడి, టంకు, కితలాంబ గ్రామాల్లో బుధవారం నాడు మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ గారి ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గారు పాల్గొన్నారు. ముందుగా టీడీపీ శ్రేణులు, గ్రామస్తులు పూలమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. పింఛన్ రూ. 1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం, మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కూడా అందజేస్తాం అని తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి, సర్పంచ్ కేరంగి లక్ష్మీ, నాయకులు పాడి సుదర్శన్ రావు, భారతమ్మ, సింహాచలం, లక్ష్మణరావు, దాసు, ధర్మరావు, కోటి, వెంకటరావు, కృష్ణ, రంజిత్, బుజ్జేశ్వరరావు, పురుషోత్తం, సీతారాం, అనిబాబు, అనిల్, ప్రసాదరావు, సుందర్ రావు, రమేష్, శరత్ కుమార్, ప్రభాకర్ రావు, సామూర్తి, బూత్ కన్వీనర్ అనీష్, రాజేష్, పెంటయ్య, కామేష్, శ్రీను, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదలపాలిట సీఎం సహాయనిధి సంజీవని



రాజాం (చైతన్యరథం): ఎంతోమంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవనిగా నిలుస్తుందని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన రూ.3లక్షల 99వేల 827 విలువ చేసే చెక్కులను ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. రాజాం ఇందిరమ్మ కాలనీకి చెందిన బొంగు వెంకటరమణమ్మకు రూ.76,714, సత్యనారాయణపురానికి చెందిన వి.శ్రీనివాసరావుకు రూ.లక్షా 1128, సంతకవిటి మండలం మిర్తివలస గ్రామానికి చెందిన గంటా రవికుమార్‌కు రూ.లక్షా 27వేల 891, గోళవలసకు చెందిన వావిలపల్లి రమేష్‌కు రూ.94వేలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. రాజాం అమ్మవారి కాలనీకి చెందిన వారణాసి స్పందన అనే మహిళ క్యాన్సర్‌తో బాధపడుతోందని పలువురు నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ఆయన స్పందించి, ఆమె కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొత్స వాసుదేవరావునాయుడు, గురవాన నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజాం నూతన ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఎమ్మెల్యేని కలిసి వారి సమస్యలు వివరించారు.

## అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు పరిపాలన



శ్రీకాకుళం (చైతన్యరథం): నగరంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని 31, 32, 34 వార్డులలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు ఇచ్చి సంక్షేమ, అభి వృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో గాడి తప్పిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, వార్డు ఇన్‌చార్జిలు విభూది సూరిబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు



పామర్రులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, కొనకళ్ల



ఆలూరు పట్టణంలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టిన బీటీ నాయుడు



ఆదోనిలో టీడీపీ ఇన్‌ఛార్జ్ మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో ప్రచారం



కోడుమూరు నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ శ్రేణులు



గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే నసీర్



చీరాలలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న టీడీపీ శ్రేణులు



దర్శి నియోజకవర్గంలో పర్యటిస్తున్న గొట్టిపాటి లక్ష్మీ



వృద్ధురాలిని సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి



పెదకూరపాడులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కుమార్



అనకాపల్లిలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటన్న ఎమ్మెల్యే కొణతాల



కొవ్వూరు నియోజకవర్గంలో ముప్పిడి వెంకటేశ్వరరావు పర్యటన



చింతలపూడిలో ఇంటింటి ప్రచారం చేపట్టిన మంత్రి అనిత, ఎమ్మెల్యే



బడె చంటి ఆంధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేపడుతున్న శ్రేణులు



గిద్దలూరులో ముత్తముల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



పుట్టపర్తిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి తదితరులు



కనిగిరి నియోజకవర్గంలో జోరు వర్షంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ముక్కు



యర్రగొండపాలెంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత ఎరిక్షన్‌బాబు



జగ్గయ్యపేటలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో తొలి అడుగు కార్యక్రమం

# ప్రతి కుటుంబానికి భరోసాగా నిలుస్తున్న సీఎం

● కాకినాడలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం చేపట్టిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, వనమాడి కొండబాబు



కాకినాడ (చైతన్యరథం): 39వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ రాజశేఖర్, పర్యవేక్షకులు లక్ష్మీనారాయణ, నగర టీడీపీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ... "ప్రతి కుటుంబానికి సీఎం చంద్రబాబు భరోసాగా నిలుస్తున్నారు. ప్రజలకు సేవ చేయడం కోసం మంత్రులను చంద్రబాబు పరిగెత్తిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే వాగ్దానాలు నెరవేర్చిందని, 175 నియోజకవర్గాల్లో సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. కాకినాడలో గంజాయి నిర్మూలన, గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు, క్రీడల అభివృద్ధిపై మంత్రివర్యుల స్పందన అభినందనీయమని తెలిపారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది

●చాగల్నాడు ఎత్తిపోతల పథకం నుంచి నీటిని విడుదల చేసిన ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): బుధవారం ఉదయం కాతేరు గ్రామ పరిధిలోని చాగల్నాడు ఎత్తిపోతల పథకంకి రాజమహేంద్రవరం గ్రామీణ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణతో కలిసి మొదటిదశ సాగునీటి విడుదల కార్యక్రమంలో ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. తొలుత గోదావరి నదికి హారతి నిచ్చి, అనంతరం మోటారు స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... చాగల్నాడు ఎత్తిపోతల పథకం ద్వారా రాజానగరం, అనపర్తి నియోజకవర్గాలలోని రంగంపేట, కోరుకొండ, రాజానగరం మండలాలలో గల 6,250 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. చాగల్నాడు మొదటి దశ నుంచి లీడింగ్ ఛానల్ ద్వారా కోలమూరులో గల రెండవ దశకు అక్కడి నుంచి మరో లీడింగ్ ఛానల్ ద్వారా పాలచర్లలోని మూడవ దశకు అక్కడి నుంచి కాలువ ద్వారా పొలాలకు సాగు నీరు చేరుతుందని తెలిపారు. చాగల్నాడు ఎత్తిపోతల పథకం మొదటి దశలో ప్రస్తుతానికి ఒక పంపు మాత్రమే పనిచేస్తోందని, మిగిలిన వాటికి మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని వొచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# దెందులూరులో తొలి అడుగు కార్యక్రమం



దెందులూరు (చైతన్యరథం): ఈ రోజు దెందులూరు నియోజకవర్గం పెదపాడు మడలం అప్పనవీడులో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ, జౌళి మరియు వస్త్ర పరిశ్రమ శాఖ మంత్రి సంజీవరెడ్డి సవిత, స్థానిక శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్లతో కలిసి పాల్గొన్న ఆప్కాబ్ చైర్మన్ మరియు ఏలూరు డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ కూటమి పాలనలో సాధించిన విజయాలను అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మరియు రాబోయే రోజుల్లో అమలు చేయనున్న హామీలను ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు. ఈ సందర్భంగా హనుమాన్ జంక్షన్లో గల శ్రీ ఆంజనేస్వామి వారిని దర్శించుకుని కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# పేదరికం లేని సమాజం కోసమే పీ4 విధానం

● పోస్టర్ విడుదల చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్



అమరావతి (చైతన్యరథం): ప్రపంచ దేశాలకు పెను సవాలుగా నిలిచిన పేదరికాన్ని తరిమికొట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూపొందించిన సమగ్ర విధానం "పీ4 - పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం" అని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బుధవారం సచివాలయంలో తెనాలి విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం జరిగింది. అనంతరం పీ4 పోస్టర్‌ను అధికారులతో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... త్వరలో పూర్తి వివరాలతో (www.zeropovertyp4.ap.gov.in) వెబ్సైట్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఎన్నారైలు, ఇతర ప్రాంతాల్లో ఉన్న తెనాలి వాసుల సహకారం తీసుకుంటూ, వారిని భాగస్వాములుగా మార్చే ప్రణాళిక చేపడుతున్నట్లు తెలిపారు. దీంతో ఎక్కువ మంది మహిళలు యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. 2047 విజన్‌లో భాగంగా 2029 నాటికి 50 లక్షల కుటుంబాలను పేదరికం నుంచి అభివృద్ధి వైపు నడిపించేందుకు కూటమి ప్రభుత్వం రూపొందించిన బృహత్తర కార్యక్రమం అన్నారు. పేదల సంక్షేమం, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించి, వారికి అవసరమైన మద్దతు కల్పించడం జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చడమే పీ4 ముఖ్య ఉద్దేశమన్నారు. తెనాలి నియోజకవర్గంలో సుమారు 14280 బంగారు కుటుంబా లను ఇప్పటికే గుర్తించామని వారికి అండగా నిలిచేందుకు 376 మంది ముందుకు వచ్చారన్నారు. వీరు దాదాపు 3289 మందిని దత్తత తీసుకున్నారు.. డేటా వెరిఫికేషన్ అనంతరం వీరి సహాయంతో వారికి ఉపాధి, చదు. వులకు తోడ్పాటు, వ్యవసాయ సాగు మార్కెటింగ్, బ్యాంకు రుణాలు ఇప్పించడం, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి వైద్య సహాయం తదితర అంశాల్లో సహాయం అందించడం జరుగుతుందన్నారు. త్వరలో మార్గదర్శకులతో పరిచయ కార్యక్రమం తెనాలిలో నిర్వహిస్తామని మంత్రి నాదెండ్ల తెలిపారు. ఈ యాక్షన్ ప్లాన్ తెనాలి నియోజకవర్గానికి ఒక రోడ్ మ్యాప్ లా మారుతుందన్నారు. సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ, తెనాలి ఎమ్మార్వో గోపాలకృష్ణ, కొల్లిపర ఎమ్మార్వో జి సిద్ధార్థ, తెనాలి ఎంపీడీవో దీప్తి, ఎంపీడీవో కొల్లిపర విజయలక్ష్మి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లక్ష్మీపతిరావు, సహాయ గణాంక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సురక్షితమైన మంచి నీరు అందించడమే లక్ష్యం

● హెడ్ వాటర్ వర్క్స్ పరిశీలనలో ఎమ్మెల్యే వాసు వెల్లడి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం నగర ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా పలు చర్యలు చేపట్టినట్లు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. సురక్షితమైన నీటిని సరఫరా చేయడానికి ఎక్కడా రాజీపడడం లేదని ఆయన స్పష్టం చేసారు. బుధవారం స్థానిక పుష్కర్ ఘాట్ చెంతన గల హెడ్ వాటర్ వర్క్స్ ని తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులతో కల్సి ఆయన పరిశీలించారు. వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ వరద వచ్చినపుడు చెత్త రావడం వాటర్ లో టర్బిటిటీ లెవెల్స్ పెరగడం, సబ్ మెర్సిబుల్ పంపులు మునిగిపోయినప్పుడు గతంలో చాలా సమస్యలు వచ్చేవని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దీన్ని గమనించి, గతంలో వెర్టికల్ టర్బైన్స్ సిస్టం ఉండేదని, దాన్నే అనుసరించాలని సూచించి రూ 84లక్షలతో వెర్టికల్ టర్బైన్స్ ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. దీనివలన గత ఆరేడు నెలలుగా దీనివలన సమస్య కూడా రాలేదని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేసారు. వెర్టికల్ టర్బైన్స్‌కి ప్రత్యామ్నాయంగా సబ్ మెర్సిబుల్ మోటార్లు కూడా ఉన్నాయని ఆయన తెలిపారు. కోటిలింగాల పేట, ధవళేశ్వరం దగ్గర ఎం ఎల్ డి ప్లాంట్స్ ఉన్నాయని, అయితే వరద వస్తే రా వాటర్ పికింగ్ సమస్యతో పాటు వర్షాకాలంలో కరెంట్ బ్రేక్ డౌన్స్ వలన మెకనైజ్డ్ ఎక్విప్ మెంట్స్‌తో ఇబ్బందులు వస్తున్నాయని ఎమ్మెల్యే వాసు తెలిపారు. రా వాటర్ పికింగ్ అనే సమస్య లేకుండా ఉంటుందని అన్నారు. హెడ్ వాటర్ వర్క్స్ దగ్గర, ధవళేశ్వరం ప్లాంట్ దగ్గర సమస్య లేదని అయితే కోటిలింగాల పేట దగ్గర వర్షాకాలంలో చెత్త పేరుకుపోయిన సమయంలో రా వాటర్ పికింగ్ సమస్య వస్తోందని, దీనివలన రెండు మూడు గంటలపాటు ఇబ్బంది వస్తోందని, దీనివలన క్వారీ ఏరియాలోని ఐదింటికి ఒకదానికొకటి సర్దుబాటు చేయాల్సి వస్తోందని ఎమ్మెల్యే వాసు అన్నారు.

# రాష్ట్రంలో పరుగులు పెడుతున్న పారిశ్రామిక అభివృద్ధి : యార్లగడ్డ

● 10 లక్షల మందికి ఉద్యోగాల కల్పనకు ఇప్పటికే ఒప్పందాలు



గన్నవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి పరుగులు పెడుతుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామంలో బుధవారం సాయంత్రం నిర్వహించారు. గ్రామంలోని ఏలూరు కాలువ కట్ట, మధ్యకట్ట, గోపాల్ కట్ట ప్రాంతాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొని గత ఏడాది కాలంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ రూపొందించిన రాష్ట్రవ్యాప్త కరపత్రాన్ని, గన్నవరం నియోజకవర్గ కరపత్రాన్ని ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావు మాట్లాడుతూ... అభివృద్ధి ప్రదాత చంద్రబాబునాయుడు ముందు చూపుతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేలా పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విశాఖపట్నం ఐటికి చిరునామాగా మారనుందని, ఇప్పటికే పలు సంస్థలు విశాఖపట్నంలో తమ కార్యకలాపాలు నిర్వహించేందుకు ముందుకు వచ్చాయని గుర్తు చేశారు. గన్నవరం ఐటీ పార్కులోను కొత్తగా ఐటీ సంస్థలు ఏర్పాటు అవుతున్నాయని, వీటికి తోడు రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తరలిరావడంతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని యార్లగడ్డ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 10 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేలా వివిధ సంస్థలతో ఒప్పందాలు ఖరారు అయ్యాయని యార్లగడ్డ పేర్కొన్నారు. రాష్ట్రంలోని యువతకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పించేలా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, మరోవైపు అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతో గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలబెట్టేందుకు తను చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు యార్లగడ్డ తెలిపారు.

# దొరికింది ఎరలే... అసలు సొర చిక్కితేనే మద్యం కుంభకోణం ఆట్టకట్టు

- దశలవారీ మద్యనిషేధమని చెప్పి.. దశలవారీ ప్రణాళికతో వేలకోట్లు కొల్లగొట్టారు
- అధికారం శాశ్వతమన్న భ్రమతో అడ్డగోలుగా రాష్ట్రాన్ని లూటీ చేశారు
- వైసీపీ నేతలు ఇప్పటికైనా రెడ్‌బుక్ రాజ్యాంగం... కక్షసాధింపులనడం మానేసి... చట్టప్రకారం నడుచుకొని తమ సచ్ఛీలతను నిరూపించుకోవాలి : ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): "గత పాలకుల విచ్చలవిడి అవినీతి.. విశృంఖల దోపిడీలో మద్యం కుంభకోణం చిన్న ఆవగింజంతే. సిట్ విచారణలో ఇప్పటివరకు దొరికింది చిన్నచిన్న ఎరలే.. అసలు సొర చిక్కితేనే ఆల్కహాల్ కుంభకోణం ఆటకట్టినట్టు... కల్తీమద్యానికి బలైన వారి ఆత్మలకు శాంతి లభించినట్టు. రోడ్డునపడిన లక్షలాది కుటుంబాలకు న్యాయం జరిగినట్టు. పసుపుకుంకుమలు పోగొట్టుకొని జీవచ్ఛవాల్లా బతుకుతున్న ఆడబిడ్డలకు న్యాయం జరిగినట్టు. ఒక్కఛాన్స్ అని ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ అండ్ కో వాటాలు.. వంతుల వారీగా రాష్ట్రాన్ని లూటీ చేశారు. ముఖ్యంగా ఎన్నికల ప్రచారంలో దశల వారీగా మద్యాన్ని నిషేధిస్తానని చెప్పిన జగన్... 5 స్టార్ హొటళ్లలో తప్ప... ఎక్కడా మద్యం దొరక్కుండా చేస్తానని.. ఆడబిడ్డల అన్నగా చెబుతున్నానంటూ ఊదరగొట్టాడు. పదవిలోకి రాగానే తన హామీని గాలికి వదిలేసి.. గాలికంటే వేగంగా తన అవినీతిని విశ్వవ్యాప్తం చేశాడు. గ్రాఫిక్స్‌ను తలదన్నేలా షెల్ కంపెనీలు సృష్టించి.. లక్షల కోట్లు దేశం దాటించేశాడు.

**శాశ్వత 'పవర్' భ్రమలతో చేసిన పాపాల్ని శాశ్వతంగా తుడిచిపెట్టవచ్చని భ్రమించారు..**

అంతులేని తన ధనదాహానికి.. అధికారం దక్కడంతో జగన్‌లోని ధన పిపాసి నిద్రలేచాడు. ప్రజల.. ప్రభుత్వ ఆస్తులతో పాటు.. సహజవనరుల్ని చెరబట్టాడు. గుట్టుగా తన పనులు చక్కబెట్టేవారిని ఏరికోరి ఎంచుకొని మద్యం కుంభకోణానికి పథకరచన చేశాడు. చట్టం కళ్లుగప్పి చాకచక్యంగా ప్రజలసొమ్ము, రాష్ట్రసంపద కొల్లేశామని తమనెవరూ ఏమీచేయలేరని జగన్ అండ్ కో ఐదేళ్లపాటు అమితానందించారు. రాజ్యాంగ పరిమితుల్ని.. న్యాయసూత్రాలను.. ప్రజాభిప్రాయాలను.. ప్రతిపక్ష పార్టీలు సహా వ్యవస్థల్ని ఖాతరుచేయకుండా పవర్‌లో ఉన్నామని పేట్రేగిపోయారు. శాశ్వతంగా అధికారంలో ఉంటామన్న ఆశల్లో తేలియాడుతూ... చేసిన పాపాలను అంతే శాశ్వతంగా తుడిచిపెట్టవచ్చని భ్రమించారు. ప్రజలెన్నుకున్న కూటమి ప్రభుత్వ రాకతో వైసీపీ అవినీతి, దోపిడీ పుట్టలు బద్దలయ్యాయి చంద్రబాబు ప్రభుత్వ పారదర్శక పాలన.. నిష్పక్షపాత విధానాలు.. సిట్‌సమగ్ర విచారణతో మద్యం మాఫియా గుట్టురట్టయింది. చేసిన పాపాల నుంచి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నాలు చేస్తున్నారు. అవినీతిపరుల్ని విడిచిపెట్టని చంద్రబాబు పట్టుదలతో.. కారాగారవాస భయంతో పాలకులపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అక్రమ అరెస్టులు.. కక్షసాధింపుల్ని సమర్థిస్తూ నోటికొచ్చినట్టు మాట్లాడిన వారే.. ఇప్పుడు తమదాకా వచ్చేసరికి నీతివాక్యాలు చెబుతున్నారు. అరపైసా అవినీతిలేని అంశంలో అక్రమంగా అరెస్ట్ చేసి, తప్పుడు కేసులు మోపి, చంద్రబాబుని అన్యాయంగా జైల్లో పెట్టి వేధించి, రాక్షసానందం పొందిన వారే, ఇప్పుడు లబోదిబోమంటున్నారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒకప్రకటనలో ధ్వజమెత్తారు.

# మూడు వంతెనల మురుగుకు సమస్యకు చెక్ : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): "రూ.2 కోట్లతో చేపట్టిన మూడు వంతెనల నుంచి మణిపురం బ్రిడ్జి అనుసంధానంగా పీకలవాగులో కలిసే డ్రెయిన్ నిర్మాణానికి సహకరించిన నెహ్రూనగర్ వాసులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. నాలుగు దశాబ్దాలుగా చినుకుపడితే మూడు వంతెనలతోపాటు నెహ్రూనగర్, మోతీలాల్ నగర్ ప్రాంతాలు నీట మునిగిపోయేవి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపబోతున్నాం" అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. డ్రెయిన్ నిర్మాణానికి సంబంధించి నెహ్రూనగర్ లో అడ్డుగా ఉన్న గృహ యజమానులను గురువారం ఎమ్మెల్యే నసీర్ వెళ్లి కలిశారు. ఎన్నో ఏళ్లుగా వర్షాకాలంలో ముంపు కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి వారికి వివరించారు. ఇళ్లు కోల్పోతున్న వారికి డ్రెయిన్ ఆవశ్యకత గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరికీ పునరావాసం కల్పించి ప్రభుత్వ పరంగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఇళ్లు కోల్పోతున్న వారు ఎమ్మెల్యే నసీర్ చెప్పిన మాటకు అంగీకరించారు. డ్రెయిన్ నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో నాలుగు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు వంతెనల వద్ద నీరు నిల్వ లేకుండా ఉండేందుకు చర్యలు చేపట్టామన్నారు. రైల్వే, మునిసిపల్ అధికారులను సమన్వయం చేసుకుంటూ డ్రెయిన్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు.

# ఇచ్చిన మాట తప్పడమే జగన్మోహన్‌రెడ్డి నైజం



మచిలీపట్నం (చైతన్యరథం): ఇచ్చిన మాట తప్పడమే జగన్మోహన్‌రెడ్డి నైజమని, త్వరలోనే ఆయన బెయిల్ క్యాన్సిల్ అయ్యి జైలుకు వెళ్లడం ఖాయమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య వ్యాఖ్యానించారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వేమూరి ఆనందసూర్య మాట్లాడుతూ... గత ఐదు సంవత్సరాల జగన్మోహన్‌రెడ్డి రాక్షస పాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం అష్ట కష్టాలపాలైన సంగతి ప్రజలందరికీ తెలుసు అన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఇచ్చిన మాట తప్పటమే మడమ తిప్పటమే ధ్యేయంగా పనిచేసిన విషయం గుర్తు చేశారు. జగన్మోహన్‌రెడ్డి తన పాలనలో మద్యనిషేధం మాట తప్పి మహిళలను మోసం చేశాడు. మద్యం పేరుతో జగన్మోహన్‌రెడ్డి వారి పరివారం కోట్లు దండుకున్నారు. 200 యూనిట్లు విద్యుత్ వినియోగదారులకు ఇస్తామన్న ఉచిత విద్యుత్‌పై జగన్ మాట తప్పాడని, కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానని చెప్పిన జగన్ ఐదేళ్లు ఏం చేయలేకపోయారని అన్నారు. రాయలసీమలో ఉక్కు ఫ్యాక్టరీ ఏది? పోలవరం ఎక్కడ పూర్తి చేశారో చెప్పాలన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థలు భ్రష్టుపట్టిపోయాయని జగన్ తన మోసపు మాటలతో 23 వేల పోస్టుల మెగా డీఎస్సీను తుంగలో తొక్కి యువతను మోసం చేశాడని అన్నారు. అన్నారు. ఈనాడు ప్రజలపై పడే విద్యుత్ భారం ఆనాటి జగన్ ప్రభుత్వానిదేనని ఆనందసూర్య మండిపడ్డారు.

# దేశం గర్వించదగ్గ మహాపురుషులు.. బాలగంగాధర్ తిలక్, చంద్రశేఖర్ ఆజాద్

- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నివాళి



మైలవరం (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధులైన లోకమాన్య బాలగంగాధర్ తిలక్ మరియు చంద్రశేఖర్ ఆజాద్‌ల జయంతి సందర్భంగా ఎన్టీఆర్ జిల్లాలోని గొల్లపూడిలో గల తెలుగుదేశంపార్టీ (టిడిపి) కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు. ఈ కార్యక్రమంలో పాల్గొని, ఈ ఇద్దరు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... "బాలగంగాధర్ తిలక్, స్వరాజ్యం నా జన్మ హక్కు' అనే నినాదంతో స్వాతంత్ర్య ఉద్యమంలో జాతీయ భావనను రగిలించారు. అలాగే, చంద్రశేఖర్ ఆజాద్ తన అపూర్వమైన ధైర్యంతో యువతకు స్ఫూర్తిగా నిలిచారు. వీరిద్దరూ భారత స్వాతంత్ర్య పోరాటంలో చిరస్థాయిగా నిలిచే సేవలు అందించారు. వారి ఆశయాలను ఈ రోజు మనం స్మరించుకోవాలి మరియు దేశ పురోగతి కోసం కృషి చేయాలి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు గొప్పవరం

- రూ.3.5 లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయనిధి పేదలపాలిట పెన్నిధిగా మారిందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వేల మందికి రూ.500 కోట్లకుపై సీఎంఆర్ఎఫ్ నిధిని ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ వర్తించని వారికి, వివిధ అనారోగ్య సమస్యలకు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స తీసుకుంటున్న రోగులకు సీఎంఆర్ఎఫ్ పథకం ఎంతో మేలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని చుండూరు మండలం, వేటపాలెం గ్రామానికి చెందిన కూరపాటి గోపి అనారోగ్యంతో ఇటీవల స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ ఇప్పించాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబును బాధిత కుటుంబ సభ్యులు కోరారు. స్పందించిన ఆయన సీఎంఆర్ఎఫ్ కింద నిధులు మంజూరుకు లేఖ రాశారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.3.50 లక్షలు మంజూరు కావడంతో బుధవారం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు బాధిత కుటుంబానికి ఆ చెక్కును అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం చంద్రబాబునాయుడు అందించే సీఎంఆర్ఎఫ్ ఎంతో మందికి భరోసా కల్పిస్తుందని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుతో పాటు నేనున్నా అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భరోసా ఇవ్వడం హర్షనీయమన్నారు.

# మృతుని కుటుంబానికి నష్టపరిహార చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): 34వ డివిజన్ దేవాపురంలో నిర్మాణములో ఉన్న కల్వర్టు స్లాబ్ కూలి మృతి చెందిన తోట అప్పారావు కుటుంబ సభ్యులకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి మున్సిపల్ కార్యాలయంలో రూ.5 లక్షల నష్ట పరిహార చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... దేవాపురంలో జరిగిన ఘటన అత్యంత బాధాకరం. వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవటానికి రూ.5 లక్షలు పరిహారంగా వారి కుటుంబాన్ని అందజేశాం. వారి కుటుంబ సభ్యులకు కుటుంబ పోషణ నిమిత్తం గుంటూరు రైతు బజార్ లో ఒక షాప్ ఇవ్వటానికి నగరపాలక సంస్థ అంగీకరించిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. వారి కుటుంబాన్ని ఆదుకోవటానికి తాము ఎప్పుడూ ముందుంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

చైతన్యరథం

# చెత్తరహిత రాష్ట్రంగా ఏపీ

### అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 165 కోట్లు మంజూరు చేసిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి నారాయణ



నెల్లూరు, చైతన్యరథం): నగరంలోని తొమ్మిదో డివిజన్ ఎఫ్సీఐ కాలనీలో 60 లక్షల రూపాయలతో ఆధునికరించిన పార్క్, 13 డివిజన్లో 15 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన షటిల్ కోర్టును రాష్ట్ర పురపాలక ,పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో కలిసి ప్రారంభించారు. షటిల్ కోర్టు, పార్కును ప్రారంభించటం సంతోషంగా ఉందని..లే అవుట్ ఎవరు వేసినా 10 శాతం స్థలం పార్కుకి వదలాలన్నారు..సిటీలో 56 స్థలాలను గుర్తించి పార్కులుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. పనిచేసే ప్రభుత్వం ఎలా ఉంటుందో చూస్తున్నారని..విజయదశమి నుంచి సిటీ లో రోడ్లను స్వీఫింగ్ మిషన్ లతో శుభ్రం చేస్తారని..రాష్ట్రంలో ప్రతీ ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు..ఆరుజిల్లాల్లో సాలిడ్ వెస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్ లు ఏర్పాటు చేసామని..ఏపీ ని చెత్తరహిత రాష్ట్రంగా మారుస్తమన్నారు..డ్రైన్లను పనులు కూడా పూర్తి చేస్తామని.. నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి 165 కోట్లు మంజూరు చేసిన సీఎంకి కృతజ్ఞతలు తెలిపారు..సాగునీటి కాలువల పనులు కూడా ప్రారంభిస్తామని..దోమల రహితంగా నెల్లూరు నగరాన్ని తీర్చి దిద్దుతామన్నారు..మాది మాటల ప్రభుత్వం కాదని ,చేతల ప్రభుత్వం అని మంత్రి తెలిపారు..ఇచ్చిన ప్రతీ హామీని ఖచ్చితంగా నెరవేరుస్తామన్నారు..అనంతరం నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడరు రాజధాని నిర్మాణ బాధ్యత చూస్తునే నియోజక వర్గ అభివృద్ధికి మంత్రి నారాయణ సార్ కృషి ఎనలేదన్నారు..ప్రజలకోసం ప్రతీ ఆరు కిలోమీటర్లకి ఒక పార్కు ఏర్పాటు చేస్తున్నారని..నా నలభై ఏళ్ళ రాజకీయ చరిత్రలో నారాయణ సార్ లాంటి నాయకుడిని చూడలేదన్నారు..కల్మషం ,గర్వం లేని గొప్ప నాయకులు సిటీలో ఉండటం మన అదృష్టం అని తెలిపారు..నుడా లో అభివృద్ధి పనులకు సహకారం అందిస్తున్న మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన , మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి, డివిజన్ క్లస్టర్ ఇంచార్జి ఊటుకూరు చంద్ర , ప్రెసిడెంట్ కాయల తిరుపతి, టీడీపీ ముఖ్యనేతలు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ట్రైసైకిళ్ళు పంపిణీ

### పాల్గొన్న ఎమ్మెల్యే కందుల

మార్కాపురం, (చైతన్యరథ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని జడ్పీ బాయ్స్ హై స్కూల్ లో ఉన్న భవిత సెంటర్లో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, అందులకు పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఎంత లోటు బడ్జెట్ లో ఉన్న సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తున్నామని కానీ వైసీపీ నాయకులు



తమపై బురద జల్లే కార్యక్రమం చేపట్టారని 6 సూపర్ సిక్స్ హామీలలో ఇప్పటికే నాలుగు హామీలను అమలు చేశామని త్వరలోనే మిగతావి పూర్తి చేస్తామని అన్నారు.




# తిరుపతికి వచ్చిన స్పీకర్, డిప్యూటీ స్పీకర్

### మహిళా సాధికార సమావేశ ఏర్పాట్లపై సమీక్ష

తిరుపతి, (చైతన్యరథం): తిరుపతి కలెక్టరేట్‌కి బుధవారం వచ్చిన శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ శ్రీ రఘురామ కృష్ణంరాజుకు జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఇతర అధికారులతో కలిసి సాదరంగా స్వాగతం పలికారు. సెప్టెంబర్ నెలలో తిరుపతిలో జరగనున్న "నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ ది ఛైర్‌పర్సన్స్ ఆఫ్ కమిటీల్స్ ఆన్ ఎంపవర్మెంట్ ఆఫ్ వుమెన్ వెల్ఫేర్" కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించేందుకు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్ వెంకటేశ్వర్ హాజరై కీలక సూచనలు చేశారు.

# క్యారీ బ్యాగులకు డబ్బు వసూళ్లు అన్యాయం

### - ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్రమంత్రి స్పందన



నెల్లూరు,(చైతన్యరథం); రిటైలర్లు.. కొనుగోలుదారుల నుంచి క్యారీ బ్యాగులకు డబ్బు వసూలు చేయడం అన్యాయమైన చర్య అని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ సహాయ మంత్రి బీఎల్ వర్మ స్పష్టం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బుధవారం లోక్‌సభలో ప్రస్తావించిన అంశాలపై కేంద్ర మంత్రి స్పష్టత ఇచ్చారు. రిటైలర్లు క్యారీ బ్యాగులకు డబ్బు చెల్లించమని అడగడాన్ని ప్రభుత్వం సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. దీనిపై మంత్రి వర్మ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. వినియోగదారుల రక్షణ, సాధికారత కోసం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం వినియోగదారుల నుంచి క్యారీ బ్యాగులకు డబ్బు వసూలు చేయడం వినియోగదారుల రక్షణ చట్టం- 2019 ప్రకారం అన్యాయమైన వాణిజ్య పద్ధతికి సమానమని స్పష్టం చేశారు. ప్రపంచీకరణ, సాంకేతికతలు, ఇ-కామర్స్ మార్కెట్లు మొదలైన ఈ యుగంలో వినియోగదారుల రక్షణ కోసం వినియోగదారుల రక్షణ చట్టం, 1986 స్థానంలో కొత్తగా వినియోగదారుల రక్షణ చట్టం- 2019 అమలులోకి తెచ్చామన్నారు. కొత్త వినియోగదారుల రక్షణ చట్టం- 2019 ద్వారా సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ ఏర్పాటు చేశామని, వినియోగదారుల కమిషన్లలో న్యాయనిర్ణయ ప్రక్రియను సరళీకరించడం, వినియోగదారుల కమిషన్ల ఆర్థిక అధికార పరిధిని పెంచడం, ఫిర్యాదును ఆన్‌లైన్‌లో దాఖలు చేయడం, విచారణ కోసం వీడియో కాన్ఫరెన్సింగ్, దాఖలు చేసిన 21 రోజుల్లోనే ఫిర్యాదులను అంగీకరించే వెసులుబాటు తీసుకొచ్చామని వివరించారు.

# వ్యవసాయ సమస్యలపై దృష్టి సారించాలి

### డీఆర్సీ సమావేశంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



నెల్లూరు, (చైతన్యరథం): జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఆధ్యక్షతన డీఆర్సీ సమావేశం జరిగింది. ఇన్ చార్జి మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా మంత్రులు డాక్టర్ పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, కలెక్టర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పలు అంశాలను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రస్థావించారు. కీలక సమస్యలపై చర్చకు డీఆర్సీ సమావేశంలో సమయం సరిపోవడం లేదని అధికారులు, ప్రజాప్రతినిధులతో శాఖల వారీగా సమావేశం నిర్వహించాలని సూచించారు. ఇన్ చార్జి మంత్రి ఫరూక్ అంగీకరించారు. యూరియా కొరతపై అధికారులను ఆరా తీశారు. రెండో పంట సీజన్‌లోనే ఇబ్బందులు ఎదురు కావవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రైతుల అవసరాల అందుబాటులో ఉంచాలని సూచించారు. బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సీజన్ అవసరాల కోసం 8.80 లక్షల బస్తాల యూరియాను అందుబాటులో ఉంచామని, రైతులు అవసరానికి కంటే ఎక్కువగా వినియోగించారని, యూరియాను పరిమితంగా వాడటంపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ ఆనంద్ వెల్లడించారు. కృష్ణానదికి వరద పోటెత్తడం, శ్రీశైలం డ్యామ్ నిండిపోయి నీటిని దిగువకు విడుదల చేస్తున్న నేపథ్యం లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా సోమశిలకు నీటి ప్రవాహాన్ని పెంచేలా మంత్రులు చర్యలు తీసుకోవాలని సోమిరెడ్డి అన్నారు. నీటి ప్రవాహ వివరాలను ఎప్పటికప్పుడు మంత్రుల దృష్టిలో పెట్టి అవసరమైన చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. వైసీపీ హయాంలో 1.10 లక్షల ఎకరాలకు 40 టీఎంసీల నీళ్లు వాడేసిన పరిస్థితులను పునరావృతం కానీయొద్దని హితవు పలికారు. అప్పట్లో ఓ అండ్ ఎం పనులను చేయకుండానే చేసినట్టు బిల్లులు చేసుకుని ఇరిగేషన్ వ్యవస్థను సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వ హయాంలో రూ.3 లక్షలు, రూ.4 లక్షలు, రూ.5 లక్షల విలువైన పనులను కూడా టెండర్ ద్వారా చేపట్టామన్నారు. వైసీపీ హయాంలో రూ.3 కోట్లు, రూ.4 కోట్లు విలువైన పనులను కూడా ప్యాకేజీల రూపంలో చూపి దోపిడీ చేశారని సభకు వివరించారు. వైసీపీ నేతల దోపిడీ కారణంగా అప్పట్లో తొలి పంటకే క్రాఫ్ హాలిడే ప్రకటించాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సంఘాల ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేసి ఒక టీఎంసీ నీటితో 12 వేల ఎకరాల వరకు పండించాల్సిందేనని స్పష్టం కండలేరు డ్యాంలో నీటి మట్టం పడిపోయిన నేపథ్యంలో ఎడమ కాలువ లిఫ్ట్ మోటార్లను అందుబాటులోకి తీసుకురాలేదని అధికారులపై ఆగ్రహం ఎడమ కాలువ కింద పంటలు ఎండిపోయే పరిస్థితి వుంటే ముందుగా మోటార్ల ట్రయల్ రన్ ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు.

కండలేరు ఎడమ కాలువ లిఫ్ట్ విషయం తన దృష్టికి వచ్చిందని, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నిధుల ద్వారా వెంటనే పనులు చేపడతామని కలెక్టర్ ప్రకటించారు. 2018లో టీడీపీ ప్రభుత్వం హయాంలో సర్వేపల్లి రిజర్వాయర్ ఆధునికీరణకు నిధులు మంజూరు చేసి పనులు చేపట్టామని, వైసీపీ హయంలో పనులను తూతూమంత్రంగా చేసి వదిలేశారన్నారు. పనుల్లో నాణ్యతలోపం స్పష్టంగా కనిపిస్తోందని, రివిట్మెంట్ కూడా పలు చోట్లు కుంగిందని, వరదలు వస్తే రిజర్వాయర్ నాట్ సేఫ్ అని ఒప్పుకున్న ఇరిగేషన్ ఎస్ఈ దేశా నాయక్ రూ.45 కోట్లతో ప్రస్తుతం ప్రతిపాదనలు పంపించామని, ఫైలు ఆర్థిక శాఖ ఉందని వెల్లడివైసీపీ నాయకులు డబ్బులు వచ్చే పనులను మాత్రం తూతూ మంత్రంగా చేసి వెళ్లిపోయారని, మంత్రులు రిజర్వాయర్ ను వచ్చి పరిశీలించాలని కోరిన సోమిరెడ్డి 20 వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సిన దేగపూడి బండేపల్లి కాలువ, తిరుమలమ్మపాళెం హైలెవల్ బ్రిడ్జి తదితర పనులను కూడా డీఆర్సీలో ప్రస్తావించిన సోమిరెడ్డి జిల్లాలోని ప్రధాన సమస్యలన్నింటిని మంత్రుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. గిరిజనుల ఇళ్ల నిర్మాణాలను తన దత్తత గ్రామం మల్లికార్జున పురం మోడల్ చేపట్టాలని, సేవాదృక్పథంతో వ్యవహరించే కాంట్రాక్టర్లకు ఇళ్ల నిర్మాణ బాధ్యతలను అప్పగించాలని సహచర ఎమ్మెల్యేలకు సూచించారు.

## పశువైద్యశాల ఏర్పాటుకు కృషి

### చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని వెల్లడి

చంద్రగిరి, చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని పాకాల మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, క్లస్టరు యూనిట్ బూత్ ఇన్చార్జిలతో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సమావేశమయ్యారు. స్థానికంగా ఉన్న సమస్యలను కొన్నింటిని అప్పటికప్పుడే జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రతి వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో మామిడి రైతులను ఆదుకునే దిశగా చర్యలు చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పాడి పరిశ్రమ అధికంగా ఉన్న ప్రాంతాలలో పశు వైద్యశాలలు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పార్టీలకు అతీతంగా పాకాల మండలాన్ని అభివృద్ధి పదం వైపు నడిపిస్తానన్నారు.



# ఇళ్ల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయండి

**అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం, గత ప్రభుత్వంలో మాదిరి తప్పిదాలు జరక్కూడదని సూచన**

రాప్తాడు, (చైతన్యరథం): ఇళ్ల పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణాల్లో గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా చూసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిటాల శ్రీరామ్, ఆర్డీఓ కేశవనాయుడు, హౌసింగ్ పీడీ, డీఈ, ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల ఎంపీడీఓలతో, తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ హౌసింగ్ వెరిఫికేషన్ ఎంత వరకు వచ్చిందని అడిగారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన తదితర పథకాల అమలుపై ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. ఎన్టీఆర్ హౌసింగ్‌కు సంబంధించి 2016 నుండి 2019 వరకు పెండింగ్‌లో ఉన్న ఇళ్లను మొబైల్ యాప్‌లో సర్వే గురించి కూడా తెలుసుకున్నారు. 2021 నుంచి 2024 వరకు మంజూరైన ఇళ్లలో ఇప్పటి వరకు ఎన్ని పూర్తయ్యాయి.. ప్రస్తుతం నిర్మాణ దశలో ఏవైనా ఉన్నాయా, అసలు ఇళ్ల పట్టాలు తీసుకుని పొజిషన్ లో లేని వారి వివరాలు పూర్తి స్థాయిలో ఉండాలన్నారు. గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు ఇచ్చినా స్వాధీనంలో లేని వాటిని తిరిగి తీసుకోవాలన్నారు. అసలు కొంత మందికి ఎక్కడ పట్టాలు ఇచ్చారో కూడా చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన జీఓ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్టు చెప్పారు. ఇళ్లు లేని ప్రతి ఒక్కరి వివరాలు తెలుసుకుని.. వారికి పట్టాలు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గత ప్రభుత్వంలోగా వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండకుండా రెవెన్యూ, హౌసింగ్ అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.





## శ్రీశైలం సుపరిపాలనలో తొలి అడుగు

**పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి**

శ్రీశైలం, (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శ్రీశైలం ఎమ్మెల్యే బ్రుడ్డా రాజశేఖర రెడ్డి నిర్వహించారు. కాలనీవాసుల ఇళ్లవద్దకు వెళ్ళి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఏడాది పాలనలో ప్రజల అభిప్రాయం, పథకాల అమలులో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

# రాయలసీమకు మోసగాడు జగన్‌రెడ్డి

**వాల్మీకి ఫెడరేషన్ చైర్ పర్సన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**

కర్నూలు, (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో వాల్మీకి ఫెడరేషన్ చైర్మెన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ ముఖ్య అతిథిగా గుండ్లకొండ పంపుహౌస్ దగ్గర జలహారతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2014-19 హంద్రీనీవా ప్రాజెక్టు కు 4182 కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులను టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసిందని కాల్వ విస్తీర్ణాన్ని 10 మీటర్ల నుంచి 16.5 మీటర్ల వరకు వెడల్పు చేసి 40 టీఎంసీల నీరు తరలించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. కానీ 2019-24 జగన్ రెడ్డి ఐదేళ్ల పరిపాలన కాలంలో 515.78 కోట్లు మాత్రమే హంద్రీనీవాకు ఖర్చు చేశారన్నారు. పైపెచ్చు 07.06.2021 జీవో జీవో నెంబర్30 ద్వారా 1977 కోట్లు అంచనాలు పెంచుకొని దోచుకొనే ప్రయత్నం చేసాడు జగన్ రెడ్డి ఐదేళ్ల పాలన కాలంలో రాయలసీమ బిడ్డని అని చెప్పుకొని సీమకే అన్యాయం చేశాడన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోని హంద్రీనీవా ఫేజ్ 1 ఫేజ్ 2 కింద 3873 కోట్లు ఖర్చు చేశారన్నారు. మొత్తం 81 మండలాల్లో 33 లక్షల మందికి త్రాగునీటీ సరఫరా అవకాశం లభిస్తుందన్నారు. కాల్వ వెడల్పుతో 3850 క్యూసెక్కులకు పెరగనున్న నీటి సామర్థ్యం పెరిగిందన్నారు. రాయలసీమ నీటి ప్రాజెక్టులకు 2014-19లో 12440 కోట్లు ఖర్చు చేశామని2019-24 జగన్ రెడ్డి రాయలసీమ ప్రాజెక్టుల కోసం 2011 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఉచిరప్ప మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు రామారావు నాయుడు రామదాస్ గౌడ్ మల్లికార్జున గౌడ్ రాజశేఖర్ గౌడ్ మల్లేపల్లి రంగుడు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మైలవరంలో....

జమ్మలమడుగు, (చైతన్యరథం): మైలవరం మండలం లింగాపురం గ్రామంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ టీడీపీలో భాగంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లిన గ్రామంలోని ప్రజలని ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి సంబంధిత అధికారులకి ఫోన్ చేసి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమం క్లస్టర్, బూత్‌లో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, చైతన్యరథం): నియోజకవర్గంలో 93 మంది పేద కుటుంబాలకు 69.13 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను దర్శి టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అందజేశారు. అనారోగ్య బాధితులకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, తాళ్లూరు మండల ఎంపీపీ తనికొండ శ్రీనివాసరావు, తాళ్లూరు, దర్శి, ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, మరెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షుడు చిన్న నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు ఉన్నారు.




# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

కోవూరు, చైతన్యరథం): ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు చేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మైపాడు (కృష్ణాపురం) కొరుటూరు (కొలిమిట్ల పాళెం) సోమరాజుపల్లి, మొత్తలు గ్రామాలలో పర్యటించారు. స్థానిక టీడీపీ కార్యకర్తలతో కలిసి ఇల్లిల్లూ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం సందర్భంగా పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు లేని పరిస్థితిని చూశానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పేదల సొంతింటి కల సాకారం చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేసిన పెన్షన్ పెంపు, దీపం 2, మత్స్యకార సేవలో, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. గంగపుత్రులు గతంలో 10 వేలు వున్న వేట నిషేధ భృతిని కూటమి ప్రభుత్వం 20 వేలకు పెంచి వేట నిషేధ కాలంలో అందచేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఫిషరీస్ అధికారుతో మాట్లాడి అర్హులైవుండి మత్స్యకార సేవలో రాని వారిని గుర్తించి వారికి ప్రభుత్వ పరిహారం ఇప్పించేందుకు కృషి చేయాలని నాయకులను ఆదేశించారు.



# జోరుగాలిలో.. హోరు వానలో ఎమ్మెల్యే ముత్తుమల ఇంటింటికీ టీడీపీ ప్రచారం

గిద్దలూరు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం సుపరిపాలన చూసి వరుణ దేవుడు కూడా వర్షాలు కురిపిస్తున్నారని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు మండలం సంజీవరాయుని పేటలో జోరు వర్షంలో కూడా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం నాడు గిద్దలూరు మండలంలోని దొడ్డంపల్లె, ఓబుళాపురం, సంజీవరాయుని పేట గ్రామాలలో పర్యటించిన అశోక్ రెడ్డి గారు ఏడాది పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వైసీపీ పార్టీ పై వ్యంగాస్త్రాలు సంధించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే వర్షాలు పడవని వైసిపి నాయకులు దుష్ప్రచారం చేయడంపై తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రంలో శ్రీశైలం, నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజ్ లు నిండిపోయాయన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రైతన్నలు కూడా ఆనందంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, మండల బీసీ నాయకులు నంది శ్రీనివాసులు, సొసైటీ బ్యాంకు డైరెక్టర్ సంగన ప్రతాప్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వినుకొండ చిన్న, షేక్షావలి, తాటగిరి శ్రావణ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీలో గజియాబాద్ మాయగాడు

## - లేని దేశానికి భారత్ ఎంబసీ కార్యాలయం



అసలు ఆ దేశమే లేదు.. కానీ ఎంబసీ ఏర్పాటు చేసి ఓ వ్యక్తి జాబ్ రాకెట్ నడుపుతున్నాడు. ఎవరికీ అనుమానం రాకుండా ఖరీదైన కార్లపై ఎంబసీ స్టిక్కర్లు, దౌత్య పాస్పోర్టులు, విదేశీ కరెన్సీ, దేశంలోని ప్రముఖ నేతలతో దిగిన నకిలీ ఫొటోలను వాడుకుంటున్నాడు. చివరకు ఉత్తరప్రదేశ్ టాస్క్ ఫోర్స్ చేతికి చిక్కాడు. జాతీయ మీడియా కథనాల ప్రకారం ఢిల్లీ ఎన్సీఆర్‌కు సమీపంలోని గాజియాబాద్‌లో హర్షవర్ధన్ జైన్ అనే వ్యక్తి తాజాగా పోలీసులకు దొరికిపోయాడు. ఆ నగరంలో అతడు విలాసవంతమైన రెండు అంతస్తుల ఇంటిని అద్దెకు తీసుకొని వెస్ ఆర్కిటికా పేరుతో దౌత్యకార్యాలయాన్ని నడుపుతున్నాడు. అది అంటార్కిటికాలోని ఒక ప్రాంతం. ఒక యూఎస్ నౌకాదళ అధికారి దేశంగా ప్రకటించుకున్నాడు. కానీ దీనికి ఎలాంటి గుర్తింపు లేదు. దీని పేరుతో జైన్ విదేశాల్లో పని ఇప్పిస్తానని యువతను నమ్మిస్తూ ఓ జాబ్ రాకెట్ నడుపుతున్నాడు. అలాగే మనీలాండరింగ్ కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని పోలీసులు అభియోగం మోపారు.

అతడిని యువత నమ్మేందుకు పలు జిమ్మిక్కులు చేశారు. రాష్ట్రపతి, ప్రధాని, ఇతర ప్రముఖ నేతలతో దిగిన నకిలీ ఫొటోలను వాడుకున్నాడు. 2011లోనూ శాటిలైట్ ఫోన్ కలిగి ఉన్నాడని అతడిపై కేసు నమోదైంది కూడా. తాజాగా ఎంబసీ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఈ నేపథ్యంలో అతడి కార్యకలాపాలపై అనుమానం వచ్చిన పోలీసులు, చివరకు నకిలీ ఎంబసీ గుట్టురట్టు చేశారు. వెస్ట్ ఆర్కిటికాతో పాటు 12 మైక్రోనేషన్ల దౌత్యపాస్‌పోర్టులు, విదేశాంగ శాఖ స్టాంపులున్న దస్త్రాలు, 34 దేశాల స్టాంపులు, రూ.44 లక్షల.. నగదు. దౌత్య నంబర్ ప్లేట్లు, ఖరీదైన కార్లను స్వాధీనం చేసుకున్నారు.

### అసలు వెస్ట్ ఆర్కిటికా ఉందా?

2001లో యూఎస్ అధికారి ట్రావిస్ మెకన్రీ దీన్ని ప్రకటించాడు. తనను తాను గ్రాండ్ డ్యూక్‌గా ప్రకటించుకున్నారు. అంటార్కిటాలో 6,20,000 చదరపు మైళ్ల మేర తనదే అని చెప్పుకున్నాడు. ఆ దేశానికి 2,536 మంది పౌరులు ఉన్నారని చెప్తున్నా.. అక్కడ ఎవరూ నివసించడం లేదు. అంటార్కిటిక్ ఒప్పందంలోని లొసుగులను ఉపయోగించుకొని దానికి తనను తాను పాలకుడిగా ప్రకటించుకున్నారు. ఆ ఒప్పందం ప్రకారం.. శాంతియుత ప్రయోజనాలు, శాస్త్రీయ పరిశోధనలకు మాత్రమే అంటార్కిటికాను ఉపయోగించుకోవాలి. మిలిటరీ, అణ్వాస్త్ర కార్యక్రమాలు, వ్యర్థాలను పడేయడానికి ఏ దేశమూ దానిని వినియోగించుకోకూడదు. ఇవే నిబంధనలు ప్రైవేటు వ్యక్తుల విషయంలో లేదు. ఆ లొసుగునే ట్రావిస్ వాడుకున్నారు. ఈ వెస్ట్‌ఆర్కిటికా ఎంబసీ పేరిట ఏర్పాటు చేసిన ఇన్‌స్టాగ్రామ్‌లో జైన్ తనను తాను ఆ దేశానికి చెందిన సంపన్నుడిగా పేర్కొన్నాడు. 2017 నుంచి దౌత్యకార్యాలయం కార్యకలాపాలు నడుస్తున్నట్లు వెల్లడించాడు. అయితే ఆర్కిటిక్ ఉత్తర ధ్రువంలో ఉండగా అంటార్కిటికాలో ఎలా వచ్చిందన్నదే మిలియన్ డాలర్ల ప్రశ్న.

# పప్పు బాలేదని ఒకరు.. పార్కింగ్ లేదని మరోకరు

### మహారాష్ట్రలో ఆగని శిందే వర్గీయుల వీరంగం



మహారాష్ట్రలోని శిందే వర్గానికి చెందిన పలువురు నేతలు తమ విపరీత చర్యలతో వార్తల్లోకి ఎక్కుతున్నారు. ఇటీవల ఓ ఎమ్మెల్యే తనకు వడ్డించిన పప్పు బాగాలేదని హోటల్ సిబ్బందిపై దాడికి దిగిన విషయం తెలిసిందే. తాజాగా మరో నేత పార్కింగ్ విషయంలో గొడవకు దిగాడు. ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే వర్గానికి చెందిన శివసేన నేత పార్కింగ్ విషయంలో సిబ్బందితో గొడవకు దిగాడు. వాగ్వాదానికి దిగి వారిపై దాడికి పాల్పడ్డాడు. అంతటితో ఆగకుండా తన వెంట తీసుకువచ్చిన భారీ కత్తిని బయటకు తీసి అక్కడి వారిని బెదిరించాడు. థానేలోని సాగర్ నగర్లో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. దాడికి పాల్పడిన నిందితుడిని శిందే వర్గం శివసేన పార్టీలోని ఓ విభాగానికి అధ్యక్షుడు అయిన ఆకాశ్ భలేరావ్ గుర్తించారు. పోలీసులు అతడితో పాటు అతడికి సహకరించిన మరో వ్యక్తిని అరెస్టు చేశారు. శివ సేన శిందే వర్గం ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ ఇటీవల ప్రభుత్వ గెస్ట్‌హౌస్లో క్యాంటీన్ సిబ్బందితో గొడవకు దిగారు. పప్పు వాసన వస్తోందని కార్మికుడిపై విచక్షణా రహితంగా దాడి చేసిన ఘటన సంచలనంగా మారింది.

# కర్ణాటక రాజధానిలో జెలిటిన్ స్టిక్స్ కలకలం

### ముమ్మరంగా బాంబు నిర్వీర్యదళం తనిఖీలు

బెంగళూరు బస్టాండ్ వద్ద పేలుడు పదార్థాలు కలకలం సృష్టించాయి. కలసిపాళ్యం బస్టాండ్ టాయిలెట్ సమీపంలో ఓ ప్లాస్టిక్ బ్యాగ్‌లో వాటిని గుర్తించారు. దాంతో స్థానికుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమయింది. "ఆరు జెలిటిన్ స్టిక్స్, కొన్ని డిటోనేటర్లు బ్యాగులో కనిపించాయి. దీనికి సంబంధించి ఇంకా ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదుకాలేదు అని బెంగళూరు పోలీసు ఉన్నతాధికారి ఎస్ గిరీశ్ మీడియాకు వెల్లడించారు. బాంబుల నిర్వీర్యదళం పోలీసులు ప్రస్తుతం ఘటనాస్థలం వద్ద ఉన్నారు. బస్టాండ్‌లో ప్రయాణికులు, దుకాణదారుల్ని బయటకు పంపించి ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇంకా వేరే ప్రదేశాల్లో ఎక్కడా కూడా పేలుడు పదార్థాలు లభించలేదని పేర్కొన్నారు.

బెంగళూరు నుంచి తమిళనాడులోని హొసూరు, కృష్ణగిరి ప్రాంతాల్లోని క్వారీల్లో బండలను పగలగొట్టేందుకు ఈ జెలిటిన్ స్టిక్స్‌ను తీసుకొని వెళుతూ ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అలాగే ఏదైనా ఉగ్రకోణం ఉందా? అని కూడా ఆరా తీస్తున్నారు. అందుకోసం బస్టాండ్ ప్రాంతంలోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

# బ్లాక్ కాఫీ, బ్లాక్ టీలు మాత్రమే సరఫరా

### చిరువ్యాపారుల విన్నూత్న నిరసన - తమపై జీఎస్టీ బాదుడుకు తిరుగుబాటు



కర్ణాటకలో చిరు వ్యాపారులు వినూత్న నిరసన చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా బేకరీల్లో టీ, కాఫీ, పాల విక్రయాలను నిలిపివేయాలని నిర్ణయించుకున్నారు. జీఎస్టీ అధికారులు తమను లక్ష్యంగా చేసుకొని నోటీసులు పంపిస్తున్నారంటూ వారు ఈ ఆందోళన చేపడుతున్నారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం "ఈరోజు మేం బ్లాక్ బ్యాడ్జీలు ధరించాం. ఏ బేకరీలో కూడా పాలవిక్రయాలు జరపడం లేదు. నిరసనకు గుర్తుగా బ్లాక్ టీ మాత్రమే అమ్ముతున్నాం" అని కార్మిక హక్కుల కార్యకర్త రవిశెట్టి మీడియాతో మాట్లాడుతూ మిగతా వ్యాపార కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతున్నారు. కానీ.. బేకరీ, చిరు దుకాణాల కౌంటర్లలో నిరసనల ప్రభావం కనిపిస్తోందన్నారు. తమ అసమ్మతి తెలియజేసేలా ట్రేడర్లు బ్లాక్ టీ, బ్లాక్ కాఫీని మాత్రమే అమ్ముతున్నారు. జీఎస్టీ విభాగం నోటీసులను వెనక్కి తీసుకోకపోతే.. తమ ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం స్పందించింది. చిరు వ్యాపారుల ప్రతినిధులతో చర్చించేందుకు తన ఇంట్లోనే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమావేశం ఏర్పాటు చేశారు.

2021 నుంచి 2024 ఆర్థిక సంవత్సరాల మధ్య జరిగిన యూపీఐ, డిజిటల్ పేమెంట్స్ ఆధారంగా జీఎస్టీ విభాగం ఈ డ్రైవ్ చేపడుతోంది. దీనికింద ఆన్‌లైన్ పేమెంట్ల విలువ రూ.20 లక్షలు (సేవలు), రూ.40 లక్షలు (వస్తువులు) దాటిన వ్యాపారులకు అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. నాలుగేళ్లలో రూ.1.63 కోట్ల లావాదేవీలు జరిగాయని, రూ.29 లక్షల జీఎస్టీ కట్టాలని తనకు నోటీసు వచ్చిందని హావేరీ ప్రాంతానికి చెందిన కూరగాయల వ్యాపారి శంకర్ గౌడ వెల్లడించారు. జీఎస్టీ పరిధిలో లేని తాజా కూరగాయలనే తాను విక్రయిస్తున్నానని, ఎప్పటికప్పుడు పన్నులు చెల్లిస్తున్నానని చెప్పారు. ఇప్పుడు తాను ఆ మొత్తం ఎలా కట్టాలని వాపోయారు. ఈ డ్రైవ్ చిరు వ్యాపారుల్లో భయాందోళనలు రేకెత్తిస్తోంది. దాంతో వారు మళ్లీ నగదు విక్రయాల వైపు మొగ్గు చూపుతున్నారు. నో యూపీఐ బోర్డులను తమ దుకాణాల ముందుంచుతున్నారు. అలాగే ఈ అంశంపై వ్యాపార సంఘాలు గురువారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి.

# మారిపోయిన మృతదేహాలు

### ఎయిర్ ఇండియా విమాన ప్రమాద బాధితుల గగ్గోలు

### స్పందించిన భారత్, యూకే సమన్వయంతో పని చేస్తున్నామని వెల్లడిఇ

ఎయిర్ ఇండియా విమాన ప్రమాద బాధితుల కుటుంబాలు మరో సమస్య ఎదురైంది. కనీసం రెండు కుటుంబాలకు చేరాల్సిన మృతదేహాలు మారిపోయినట్లు తేలింది. బాధితుల పక్షాన పనిచేస్తున్న న్యాయవాది ఒకరు ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ మృతదేహాలు అహ్మదాబాద్‌లోని ఓ ఆస్పత్రి నుంచి సేల్ చేసిన శవపేటికలో తరలించారు.

తాజాగా బాధితుల పక్షాన కేసును చూస్తున్న కేస్టోన్ ' సంస్థకు చెందిన న్యాయవాది మాట్లాడుతూ "మృతుల అవశేషాలను తప్పుగా గుర్తించి వాటినే యూరే పంపించారు. అసహజ మరణాల మృతదేశాలను పరిశీలించే కరోనర్ మృతదేహాల అవశేషాలడు పరీక్షలు నిర్వహించగా విషయం బయటపడింది. ఈ విషయాన్ని సదరు కుటుంబానికి తెలియజేయడంతో అంత్యక్రియలను వాయిదా వేసుకొంది. శవ పేటికలోని దృతదేహం గుర్తు తెలియని వ్యక్తిదని, తమ కుటుంబ సభ్యుడిది కాదని వెల్లడించారు.

మరో శవ వేటికలో వేర్వేరు వ్యక్తుల అవశేషాలున్నాయని సదరు న్యాయవాది చెప్పాడు. ఒక కుటుంబానికి ఇద్దరు వ్యక్తులకు చెందిన అవశేషాలను అంత్యక్రియలకు పంపేముందు వేరు చేశారు. గత జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ నుంచి బండన్ బయర్దేన ఎయిర్ ఇండియా విమానం ప్రమాణానికి గురయింది. దీనిలో 243 మంది చనిపోయారు. వీరిలో 53 మంది బ్రిటన్ వాసులు ఉన్నారు. చాలా మంది అంత్యక్రియలు భారత్‌లోని నిర్వహించారు. కేవలం 12 మంది మృతదేహాల అవశేషాలను మాత్రమే బ్రిటన్‌కు తరలించారు. వీటికి డీఎన్ఏ పరీక్షలు అహ్మదాబాద్‌లోని సివిల్ ఆస్పత్రిలో నిర్వహించారు. మృతుల బంధువులను పిలిపించి వారి నుంచి డీఎన్ఏ నమూనాలు సేకరించారు సాయం చేసేందుకు ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ సర్వీసెస్ సంస్థను నియమించింది.



బ్రిటన్ కుటుంబాలకు సాయం చేస్తున్న ఎవియేషన్ బాయర్ జేమ్స్ హేలీ.. ప్రాట్ మాట్లాడుతూ నేను బ్రిటిష్ కటుంబాలతో 30 రోజులుగా ఉన్నాను, మొదట వారి ఆత్మీయుల మృతదేహాలను వెనక్కి తీసుకురావాలని కోరుకున్నారు. వాటిల్లో కొన్ని మారిపోయాయి. వీటిని సరిచేయడానికి మరికొన్ని వారాలు పట్టొచ్చు అని పేర్కొన్నారు. ఇప్పుడు శిథిలాల నుంచి సృతదేహాలను వెలికి తీసిన ప్రక్రియ నుండి తిరిగి పరిశీలించడం మొదలు పెట్టారు.

మరోవైపు, ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ అంశం తమ దృష్టికి వచ్చిందని, యూకే వైపు నుంచి సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నట్లు తెలిపింది. విమాన. దుర్ఘటన తర్వాత అధికారులు ప్రోటోకాల్, సాంకేతిక పరిజ్ఞానంతో మృతదేహాల గుర్తింపు చేపట్టినట్లు స్పష్టం చేసింది. అన్ని మృతదేహాల గుర్తింపులో వృత్తి నైపుణ్యంతో ఎంతో బాధ్యతతో వ్యవహరించినట్లు కేంద్ర విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ వైశ్వాల్ తెలిపారు.

# కీవ్‌లో రోడ్డెక్కిన జనం

**నాబుపై జెలెన్‌స్కీ అత్యుత్సాహమే కారణం**



ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో ప్రజలు పెద్దఎత్తున రోడ్లెక్కారు. అవినీతి నిరోధక సంస్థలను బలహీనపర్చేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేసిన ప్రయత్నం బెడిసికొట్టడమే దీనికి కారణం. ఇటీవల అధ్యక్షుడు దేశంలోని యాంటీ కరెప్షన్ బ్యూరోను బలహీన పర్చే బిల్లుపై సంతకాలు చేయడంతో అంతర్జాతీయగా తీవ్రస్థాయిలో విమర్శలు చెలరేగాయి. కీవ్‌లో భారీ ఆందోళనలూ మొదలయ్యాయి. ఉక్రెయిన్‌లోని నేషనల్ యాంటీ కరెప్షన్ బ్యూరో (నాబు), స్పెషలైజ్డ్ యాంటీ కరెప్షన్ ప్రాసిక్యూషన్స్ ఆఫీస్ (సోపా)ను ప్రాసిక్యూటర్ జనరల్ ఆధీనంలోకి తీసుకొచ్చారు. దీనిని సమర్థించుకొంటూ జెలెన్‌జ్కి బుధవారం మాట్లాడారు. వీటిల్లో రష్యా ప్రభావాన్ని తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకొన్నట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం అవినీతి నిరోధక వ్యవస్థల పనితీరు నాసిరకంగా ఉందని చెప్పారు. "చట్టాన్ని ఉల్లంఘించిన వారికి శిక్ష తప్పదన్న విషయాన్ని ప్రాసిక్యూటర్ జనరల్ నిర్ధరిస్తారు" అని వ్యాఖ్యానించారు. ఈ బిల్లు పాస్ అయ్యాక వేలమంది ప్రజలు కీవ్ రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టారు. 2022లో రష్యా ఆక్రమణ చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారి ఈ స్థాయిలో కీవ్‌లో నిరసనలు జరిగాయి. ల్వివ్, డెనిప్రో, ఒడెసాలో కూడా ప్రదర్శనలు చేపట్టారు.

ఈసందర్భంగా ఉక్రెయిన్‌లోని ఓ ఆందోళనకారుడు మాట్లాడుతూ.. "మేము ఐరోపాను ఎంచుకొన్నాం.. అంతేకానీ నియంతను కాదు. మా నాన్న దీనికోసం ప్రాణత్యాగం చేయలేదు" అని పేర్కొన్నారు. దాదాపు పదేళ్లుగా చేపడుతూ వస్తున్న ప్రజాస్వామ్యం, అవినీతి వ్యతిరేక చర్యలకు ఈ బిల్లు గండి కొట్టిందన్న విమర్శలున్నాయి. వాస్తవానికి ఉక్రెయిన్‌లోని బలమైన అవినీతి వ్యతిరేక వ్యవస్థ కారణంగానే పశ్చిమ దేశాలతో సంబంధాలు మెరుగుపడటంతోపాటు.. నిధులు వస్తున్నాయి. ఈక్రమంలో ఐరోపా కమిషన్ ప్రతినిధి గిల్లామ్ మెర్సియర్ స్పందిస్తూ.. ఆ దేశంలోని పరిణామాలు ఆందోళనకరమన్నారు.

ప్రస్తుతం ఉక్రెయిన్ చీఫ్ ప్రాసిక్యూటర్‌గా అధ్యక్షుడు జెలెన్‌స్కీకి నమ్మిన బంటుగా పేరున్న రుస్లాన్ క్రావెంకో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త బిల్లు ప్రకారం నాబులో ఉన్న రష్యా గూఢచారుల కోసం ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీసు, ప్రాసిక్యూటర్ జనరల్ ఆఫీసు తనిఖీలు చేపట్టి అరెస్టు చేస్తుందన్నారు. అయితే ఇది దుర్వినియోగం అవుతుందని ఇప్పటికే పశ్చిమ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# ట్రంప్ పెళ్లికి.. ఎప్‌స్టీన్ హడావుడి

**సెక్స్ కుంభకోణం గుట్టు బయటపెడుతున్న మీడియా**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిస్థితి ముందు నుయ్యి.. వెనక గొయ్యి అన్న చందంగా మారింది. ఎన్నికల ప్రచారంలో ఎప్‌స్టోన్ సెక్స్ కుంభకోణం వివరాలు వెల్లడిస్తానని, ఓట్లు జుర్రుకున్నాక.. ఇప్పుడు తూచ్ అదేంలేదంటూ బుకాయించారు. కానీ, ఈవిషయంలో ఒత్తిడి పెరిగేకొద్దీ వాటిని బయటకు తెచ్చేందుకు తటపటాయిస్తున్నారు. ఈలోపే అమెరికా పత్రికలు ఎప్‌స్టీన్‌తో ట్రంప్ రాసుకుపూసుకు తిరుగుతున్న ఫొటోలను.. ఘటనలను తవ్వి తీస్తున్నాయి. మొన్న వాల్‌స్ట్రీట్ బర్త్‌డే- లెటరును బహిర్గతం చేయగా.. నిన్న కళాకారిణి మారియా ఫార్మర్ అనుభవాన్ని న్యూయార్క్ టైమ్స్ వెలుగులోకి తెచ్చింది. ఇక ట్రంప్ రెండో పెళ్లిలో ఎప్‌స్టీన్ చేసిన హడావుడిని నేడు సీఎన్‌ఎన్ ఫొటోలతో సహా బయటపెట్టింది. దీంతో మాగా (మేక్ అమెరికా గ్రేట్ అగైన్) గ్యాంగ్ ట్రంప్‌పై కారాలు, మిరియాలు నూరుతోంది. అమెరికాలో భారీ సెక్స్ కుంభకోణానికి ఆధ్యుడైన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో తనకు పెద్దగా సంబంధాలు లేవని అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నా.. ఆధారాలు మాత్రం అందుకు భిన్నంగా వెలువడుతున్నాయి. తాజాగా అమెరికా పత్రిక సీఎన్‌ఎన్ ట్రంప్- ఎప్‌స్టీన్ కలిసి పాల్గొన్న పలు కార్యక్రమాల చిత్రాలు, వీడియోలను వెలుగులోకి తీసుకొచ్చింది. వీటిల్లో 1993లో ట్రంప్ రెండో వివాహంలో ఎప్‌స్టీన్ పాల్గొన్న దృశ్యాలూ ఉన్నాయి. ఇది న్యూయార్క్‌లోని ప్లాజా హోటల్లో జరిగింది. ఈ చిత్రాలను ఫొటోగ్రాఫర్ డాఫ్నెజ్ జోన్స్ తీశారు.

సీఎన్‌ఎన్ ఇతర ఆన్‌లైన్ ఆర్కైవ్‌లను కూడా పరిశీలించింది. వీటిల్లో మరికొన్ని ఆధారాలు సేకరించింది. ఆ పత్రిక కెఫైల్ బృందం 1990-2000 మధ్య న్యూయార్క్‌లో జరిగిన విక్టోరియా సీక్రెట్ ఫ్యాషన్ షోలో ట్రంప్- ఎప్‌స్టీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుకోవడం కూడా కనిపించింది.

2002లో ట్రంప్ ఓ సందర్భంలో న్యూయార్క్ మ్యాగజైన్‌తో మాట్లాడుతూ ఎప్‌స్టీన్ అద్భుతమైన వ్యక్తి అంటూ కితాబిచ్చారు. తాను మహిళలను, యువతులను ఎంత ఇష్టపడతానో అతడూ అంతేనని పేర్కొన్నారు. అంతేకాదు.. తన సొంత పుస్తకమైన 'ట్రంప్: హౌటూ గెట్ రిచ్'లో కూడా మిస్టీరియస్ జెఫ్రీ అని అంటూ ప్రస్తావించారు. ఇక ఎప్‌స్టీన్ 50వ పుట్టిన రోజుకు ట్రంప్ అతడికి శుభాకాంక్షల లేఖను పంపారని వాలెట్ ఇటీవల బయటపెట్టింది. దీనిలో 'హ్యాపీ బర్త్ డే: ప్రతి రోజు ఓ అద్భుతమైన రహస్యం కావచ్చు' అంటూ సందేశం ఉంచారు.

1980ల్లో వీరిద్దరూ న్యూయార్క్, పామ్‌బీచ్ నిర్వహించే ఈవెంట్లలో తరచూ కలుసుకొనేవారు. కొన్నాళ్ల తర్వాత ఓ ప్రాపర్టీ వివాదంలో ఇద్దరూ దూరమైనట్టు తెలుస్తోంది. తాజాగా తన పెళ్లి ఫొటోలు బయటకు రావడంతో ట్రంప్ సీఎన్‌ఎన్‌కు ఫోన్ చేసి "నన్ను ఆట పట్టిస్తున్నారా..?" అని వ్యాఖ్యానించారు.

# మళ్లీ మొదలైన వీసాల జారీ

***నేటి నుంచి చైనీయులకు భారత్ టూరిస్ట్ వీసాలు***



దాదాపు ఐదేళ్ల తర్వాత చైనీయులకు భారత్ టూరిస్టు వీసాల జారీ ప్రక్రియను పునఃప్రారంభిస్తున్నట్లు చైనాలోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. జులై 24నుంచి చైనా పౌరులకు టూరిస్టు వీసాలు మంజూరుచేయనున్నట్లు తెలియజేసింది. కొవిడ్, గల్వాన్ సంఘర్షణల నేపథ్యంలో గతంలో భారత్, చైనా పౌరులకు జారీ చేసిన పర్యాటక వీసాలను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపరుచుకునేలా ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో.. మళ్లీ వీసాల జారీని పునఃప్రారంభిస్తున్నారు. 2020 ప్రారంభంలో కొవిడ్ మహమ్మారి కారణంగా చైనాలోని వివిధ యూనివర్సిటీల్లో చదువుకుంటున్న సుమారు 22 వేలమంది భారత విద్యార్థులు స్వదేశానికి తిరిగి వచ్చారు. ఆ సమయంలోనే భారత్ అన్ని దేశాల టూరిస్టు వీసాల జారీలను నిలిపివేసింది. కొంతకాలం తరువాత విద్యార్థులు భౌతికంగా తరగతులకు హాజరవుతామని అభ్యర్థించినప్పటికీ రెండేళ్లైనా చైనా వారిని అనుమతించలేదు. ఈవిషయంపై ఆ దేశానికి భారత ప్రభుత్వం పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ డ్రాగన్ స్పందించకపోవడంతో.. ఆ దేశ పౌరులకు జారీ చేసిన టూరిస్ట్ వీసాలను సస్పెండ్ చేస్తూ.. 2022లో భారత్ తరపున ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ ఓ సర్క్యులర్ జారీ చేసింది.

కొవిడ్ 19, గల్వాన్ సంఘర్షణల నేపథ్యంలో భారత్- చైనాల మధ్య పలు విభేదాలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఇరుదేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులను సైతం నిలిపివేశారు. అయితే, ఇటీవల లద్దాఖ్ సరిహద్దులో బలగాల ఉపసంహరణ, గస్తీ పునఃప్రారంభం, నేరుగా విమాన సర్వీసుల పునరుద్ధరణ, కైలాస మానససరోవర్ యాత్ర పునఃప్రారంభం వంటి విషయాల్లో ఇరుదేశాలు పలు ఒప్పందాలు చేసుకున్నాయి. ఇటీవల భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్

# ఆస్ట్రేలియాలో అమానుషం

**జాత్యాహంకార దాడిలో భారతీయ విద్యార్థికి గాయాలు**



ఆస్ట్రేలియాలో ఓ భారతీయ విద్యార్థిపై కొందరు దుండ గులు దాడికి పాల్పడ్డారు. దీంతో తీవ్ర గాయాలపాలైన ఆ విద్యార్థి ఆస్పత్రిలో చేరాడు. ఈనెల 19న అడిలైడ్‌లో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భారత్‌కు చెందిన చరణ్ ప్రీత్ సింగ్ తన భార్యతో కలిసి బయటకు వెళ్లాడు. ఈ క్రమంలో తమ కారును ఓ పక్కన పార్క్ చేసి నడుస్తుండగా.. ఐదుగురు దుండగులు వేరే వాహనంలో అక్కడికి వచ్చి చరణ్‌పై భౌతిక దాడికి దిగారు. పదునైన వస్తువులతో కొడుతూ.. అతన్ని దూషించారు. ఈ ఘటనలో చరణ్ ముఖం, వెనక భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని స్థానికులు ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను ఎవరో వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. కారు పార్కింగ్ కారణంగానే వివాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నట్టు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఆస్పత్రిలో చరణ్ మాట్లాడుతూ.. ఈ దాడి తనను కలచి వేసిందన్నారు. ఇలాంటివి జరిగినప్పుడు భారత్‌కు తిరిగి వెళ్లిపోవాలనిపిస్తుందన్నారు. ఇక దాడికి పాల్పడిన దుండగుల్లో 20 ఏళ్ల వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు తెలిపారు. సీసీ టీవీ దృశ్యాల ఆధారంగా మిగిలిన వారినీ పట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. దక్షిణ ఆస్ట్రేలియా ప్రీమియర్ పీటర్ మాలినాస్కస్ ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి జాత్యహంకార దాడులను సహించేది లేదని హెచ్చరించారు.

# గాజాలో ఆకలి చావులు!

**- 48 గంటల్లో 20మంది మృతి**

**- ఇప్పటివరకూ 88 ఆకలి చావులు నమోదు**

ఇజ్రాయెల్ దిగ్బంధనంలో విలవిలలాడుతున్న గాజా ప్రాంతంలో ఆకలి చావుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. గడచిన 48 గంటల్లో ఈ ప్రాంతంలో 20మంది ఆకలితో మరణించారని హమాస్ మంగళవారం ప్రకటించింది. ఇది కనీవినీ ఎరుగని పరిణామమని పాలస్తీనాలో హమాస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆరోగ్యశాఖ డైరెక్టర్ మునీర్ అల్ బరష్ అన్నారు. గాజాలో యుద్ధం ప్రారంభమైన నాటినుంచీ మొత్తం 88మంది ఆకలి చావుకు గురయ్యారనీ, వారిలో 20మంది గత రెండు రోజుల్లోనే మృతి చెందడం విషమిస్తున్న పరిస్థితికి అద్దం పడుతోందని పేర్కొన్నారు. కాగా గాజాలో ఇప్పటివరకూ తీవ్ర పోరాటానికి దూరంగా ఉన్న ప్రాంతాల్లోకి ఇజ్రాయెల్ బలగాలు చొచ్చుకుపోతున్నాయి. మరోవైపు ఇజ్రాయెల్ యథేచ్ఛగా మారణహోమాన్ని కొనసాగిస్తోంది, తాజా దాడుల్లో 20మంది పాలస్తీనీయులు మరణించారు. మరో 38మంది గాయపడ్డారు. మరోవైపు గాజా నగరంలో ఆహారం కోసం ఎదురుచూస్తున్న సమూహంపై జరిగిన దాడిలో మరో 8మంది మరణించారు.

**పౌరులతో ప్రయాణించి..**

# ట్రామ్ రైలులో దుబాయ్ పాలకుడు బిన్

**ప్రజా రవాణాను స్వయంగా పరిశీలిన**

సాధారణంగా దేశాన్ని పాలించే పాలకులు కట్టుదిట్టమైన భద్రతా సిబ్బంది నడుమ బయటకు వస్తారు. ఏదైనా ప్రాంతాన్ని సందర్శించాలంటే అక్కడి అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేస్తుంటారు. కానీ, వాటన్నింటికీ భిన్నంగా దుబాయ్ పాలకుడు షేక్ మహమ్మద్ బిన్ ప్రయాణించారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సడన్‌గా ట్రామ్ స్టేషన్‌ను సందర్శించేందుకు వచ్చిన రషీద్ అక్కడ కొందరు అధికారులతో మాట్లాడి.. ప్రజారవాణాకు సంబంధించి పలు విషయాలపై చర్చించారు.

దుబాయ్ రోడ్స్ అండ్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ దీనికి సంబంధించిన వీడియోలను పోస్టు చేసింది. అనంతరం ఆయన ప్రయాణికులతో రద్దీగా ఉన్న ట్రామ్‌లోకి ఎక్కి ప్రయాణించారు. ఎలాంటి హడావుడి లేకుండా.. ఒక పక్కగా కూర్చొన్న ఆయన్ను చూసిన ప్రయాణికులు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. దీన్ని ఓ వ్యక్తి వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. దుబాయ్ ప్రజారవాణా వ్యవస్థల అభివృద్ధి పనులను వ్యక్తిగతంగా పర్యవేక్షించేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాల్లో ఇదొక భాగమని అధికారులు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రపంచంలో మీలాంటి నాయకుడు లేరు' అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఇక, దుబాయ్ పాలకుడు ఇలా సామాన్యులతో కలిసి కన్పించడం ఇదే తొలిసారి కాదు. 2023లో దుబాయ్ మెట్రో రైలులో ప్రయాణించారు. నాటి దృశ్యాలు కూడా సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొట్టాయి.

# రాణించిన సాయి సుదర్శన్, జైశ్వాల్

## తొలిరోజు భారత్ స్కోరు 264/4 - ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్ట్



మాంచెస్టర్‌లోని ఓల్డ్‌ట్రాఫోర్డ్ మైదానంలో ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్ ఇండియా తొలిరోజు బుధవారం ఆట ముగిసే సమయానికి నాలుగు వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. క్రీజులో రవీంద్ర జడేజా ( 19, 37 బంతుల్లో), శార్దూల్ ఠాకూర్ (19, 36 బంతుల్లో) ఉన్నారు. యశస్వి జైశ్వాల్, సాయి సుదర్శన్ అర్ధ శతకాలతో రాణించారు. కెప్టెన్ శుభమన్ గిల్ మరోసారి నిరాశపరిచాడు.

సాయి సుదర్శన్, పంత్ మధ్య చక్కటి భాగస్వామ్యంలో భారత్ మంచిస్కోరు సాధించేందుకు బాటలు వేస్తున్న సమయంలో రిషబ్ పంత్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుతిరగటం భారత్‌ను ఆందోళనకు గురిచేసింది. టీ విరామం తరువాత 68 ఓవర్‌లో క్రిస్ వోక్స్ వేసిన బంతి నేరుగా పంత్ కుడికాలికి తగలటంతో గాయపడ్డాడు. భరించలేని నొప్పితో పంత్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుతిరిగాడు. అప్పటికి సాయి సుదర్శన్, పంత్ కలిసి నాలుగో వికెట్‌కి 72 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. క్రీజులో కుదురుకుని బ్యాటింగ్ చేస్తూ భారీ స్కోరు సాధించేలా కనిపించిన సాయి సుదర్శన్ (61, 151 బంతుల్లో)ను బ్రైడెన్ కార్స్ క్యాచ్ పట్టగా బెన్‌స్టోక్స్ అవుట్ చేశాడు.

అంతకు ముందు తొలిసెషన్‌తో ఇంగ్లాండ్ బౌలర్లుకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా భోజన విరామ సమయానికి భారత్ వికెట్ నష్టపోకుండా 78 పరుగులు చేసింది. ఓపెనర్లు కేఎల్ రాహుల్ నిలకడగా ఆడారు. అయితే లంచ్ తరువాత సెషన్‌లో ఇంగ్లాండ్ బౌలర్లు ఆధిపత్యం చూపించారు. 71 పరుగులకు 3 వికెట్లు తీసుకుని మ్యాచ్‌ను తమ అదుపులోకి తెచ్చుకున్నారు. రెండో సెషన్ మొదలైన కాసేపటికే కేఎల్ రాహుల్ (46: 98 బంతుల్లో 4 ఫోర్లు) క్రిస్ వోక్స్ బౌలింగ్లో థర్డ్ స్లిప్లో జాక్ క్రాలీకి క్యాచ్ పట్టగా ఔటయ్యాడు. దీంతో 94 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. యశస్వి జైస్వాల్ (58, 107 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకం చేసి వెనుదిరిగాడు. ఎనిమిదేళ్ల తర్వాత టెస్టు మ్యాచ్ ఆడుతున్న స్పిన్నర్ లియామ్ డాసన్ బౌలింగ్లో స్లిప్‌లో హ్యారీ బ్రూక్‌కు క్యాచ్ ఇచ్చి యశస్వి ఔటయ్యాడు. కెప్టెన్ శుభమన్ గిల్ (12: 23 బంతుల్లో) నిరాశపర్చాడు. బెన్ స్టోక్స్ వేసిన 49.1 ఓవర్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. అతడు రివ్యూ తీసుకున్నా ఫలితం లేకపోయింది.

ఇంగ్లాండ్ బౌలర్లలో బెన్‌స్టోక్స్ 2, క్రిస్ వోక్స్, లియామ్ డాసన్ చెరో వికెట్ తీసుకున్నారు.

**భారత్ తుది జట్టులో మూడు మార్పులు**

ఈ మ్యాచ్‌కు భారత్ తుది జట్టులో మూడు మార్పులు చేసింది. ఆకాశ్ దీప్, అర్షదీప్ సింగ్ గాయాల బారినపడటంతో కొత్తగా జట్టులోకి వచ్చిన పేసర్ అంశుల్ కాంబోజ్ భారత్ తరపున తొలి మ్యాచ్ ఆడే ఛాన్స్ కొట్టేశాడు. జిమ్‌లో గాయపడి సిరీస్ మొత్తానికి దూరమైన నితీశ్ రెడ్డి స్థానంలో శార్దూల్ ఠాకూర్ తుది జట్టులోకి వచ్చాడు. ఇక, వరుసగా విఫలమవుతున్న వస్తున్న కరుణ్ నాయర్‌పై వేటు వేసి సాయి సుదర్శన్‌కు అవకాశం ఇచ్చారు.





# లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో కొత్త నిబంధనలు

పారిస్ ఒలింపిక్స్ సమయంలో అల్జీరియా బాక్సర్ ఇమానె ఖెలిఫ్ ఉదంతం సంచలనం రేపింది. పురుష లక్షణాలు అధికంగా ఉన్న ఆమెను మహిళలకు సంబంధించిన బాక్సింగ్ పోటీల్లో ఎలా అనుమతిస్తారని పెద్దఎత్తున చర్చ జరిగింది. అయితే, లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో మాత్రం అలాంటి ఘటనలు ఉండకపోవచ్చు. 2028 ఒలింపిక్స్ పోటీలు అమెరికాలోని లాస్ ఏంజెలెస్ వేదికగా జరగనున్నాయి. ట్రాన్స్‌జెండర్ల విషయంలో అమెరికా ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తోన్న సంగతి తెలిసిందే. మహిళల క్రీడల్లో ట్రాన్స్‌జెండర్లను దూరంగా ఉంచేందుకు ఉద్దేశించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ఈ ఏడాది ఫిబ్రవరిలో ట్రంప్ సంతకం చేశారు. అంతేకాకుండా ట్రాన్స్‌జెండర్ అథ్లెట్లు మహిళల క్రీడల్లో పాల్గొనడానికి అనుమతించే సంస్థలకు నిధులను రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈ విధానం ప్రకారం, మహిళల పోటీల్లో స్త్రీ లింగం కలిగిన అథ్లెట్లు మాత్రమే పాల్గొనాలి. ఈ క్రమంలోనే అమెరికా ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ (USOPC) కొత్త రూల్స్ ప్రకటించింది. ఖుూరాజ సీఈఓ సారా హిర్ష్‌ల్యాండ్, అధ్యక్షుడు జీన్ సైక్స్ జాతీయ క్రీడా సంఘాలకు రాసిన లేఖలో ఫెడరల్ ప్రభుత్వ నిబంధనలను పాటించే బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు. మహిళల కోసం న్యాయమైన, సురక్షితమైన పోటీ వాతావరణాన్ని నిర్ధారించడం ఈ విధానం లక్ష్యమని వెల్లడించారు. ఈ కొత్త విధానం గురించి సోమవారం USOPCవెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. దీంతోపాటు జాతీయ క్రీడా సంఘాలకు కూడా ఒక లేఖ ద్వారా తెలియజేశారు. అమెరికాలోని పలు క్రీడా సంస్థలు ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాయి. అయితే పురుషుల పోటీల్లో మాత్రం ట్రాన్స్‌జెండర్ మహిళలు, ట్రాన్స్‌జెండర్ పురుషులు, నాన్-బైనరీ, ఇంటర్‌సెక్స్, సిస్‌జెండర్ పురుష అథ్లెట్లకు అవకాశం ఉంటుంది.

2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో అంతర్జాతీయ ఒలింపిక్స్ సంఘం (ఐఓసీ) కూడా తన విధానాలను మార్చుకోనుంది. అయితే ఈ కొత్త నిబంధనలు క్రీడా సమాఖ్యలపై పెను ప్రభావం చూపించే అవకాశం ఉంది. మరోపక్క ట్రాన్స్‌జెండర్ అథ్లెట్ల హక్కులు, క్రీడల్లో న్యాయం గురించి చర్చ కొనసాగుతోంది. ఈ నిర్ణయం క్రీడా ప్రపంచంలో మరిన్ని మార్పులకు దారితీసే అవకాశం ఉంది.

# ఆసియా నిబంధనలు ఇక్కడెలా అమలు చేస్తారు

**- స్లో ఓవర్ రేట్ జరిమానాపై ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్**

లార్డ్స్ టెస్ట్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా తమ జట్టుపై ఐసీసీ జరిమానా విధించడం సరికాదని ఇంగ్లాండ్ టెస్ట్ జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ అన్నాడు. స్లో ఓవర్ రేట్ కారణంగా ఇంగ్లాండ్‌కు 10 శాతం జరిమానాతో పాటు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పట్టికలో రెండు పాయింట్ల కోత పడిన సంగతి తెలిసిందే. మాంచెస్టర్‌లోని ఓల్డ్‌ట్రాఫోర్డ్ మైదానంలో నాలుగోటెస్ట్ ప్రారంభం సందర్భంగా స్టోక్స్ మాట్లాడుతూ ఐసీసీ తమ జట్టుకు జరిమానా విధించడం పైనా స్పందించాడు. ఓవర్ రేట్ విషయంలో నాకేమీ ఆందోళన లేదు. అయితే, మేం కావాలనే చేశామనడం సరికాదు. ఇంగ్లాండ్ పిచ్‌లపై బౌలింగ్ ఎంత కష్టంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఆసియాలో ఉన్నట్లుగా ఇక్కడా ఒకే రూల్స్ పెట్టడం సరైంది కాదు. అక్కడ 70 శాతం ఓవర్లను స్పిన్నర్లే విసురుతారు. అదే



న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌లో ఎక్కువగా పేస్ బౌలింగ్ వేస్తారు. స్పిన్నర్లు చాలా తక్కువ సమయం తీసుకుంటారు. అందుకే ఓవర్లకు సమయం ఎక్కువ పడుతుంది. స్లో ఓవర్ రేట్‌పై ఐసీసీ హేతుబద్ధంగా ఆలోచించాలి. ఆయా ఖండాలను బట్టి నిబంధనల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది. మా స్పిన్నర్ షోయబ్ బషీర్‌కు గాయం కావడం కూడా లార్డ్స్ టెస్ట్‌లో మేం త్వరగా ఓవర్లను పూర్తి చేయకపోవడానికి ఓ కారణం. మొత్తం ఫాస్ట్ బౌలర్లతోనే బౌలింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని బెన్ స్టోక్స్ వెల్లడించాడు..

**దూకుడుగానే..**

ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లాండ్ భారత్ పోటాపోటీగా తలపడుతున్నాయి. ఇరు జట్లూ నాణ్యమైన క్రికెట్ ఆడుతున్నాయి. మేం అదేపనిగా స్లెడ్జింగ్ చేయాలని అనుకోం. కానీ ప్రత్యర్థి జట్టు ఘర్షణకు దిగితే మేం ఏమాత్రం వెనక్కి తగ్గం. నాలుగో టెస్టుకు తగినంత విశ్రాంతి దొరికింది. ఓ రెండురోజుల పాటు అలాగే పడుకున్నా. నా కుటుంబంతో కలిసి చాన్నాళ్లైందని అనిపించింది. ఈ బ్రేక్‌తో ఈ మ్యాచ్‌కు ఉత్సాహంగా సిద్ధమయ్యాం. మాంచెస్టర్లో మా బౌలర్ క్రిస్ వోక్స్‌కు మంచి రికార్డు ఉంది. ఈ టెస్ట్ లోనూ దూకుడుగానే ఆడతామని స్పష్టం చేశాడు.

# తొలిబంతికే సిక్స్.. తండ్రికి కుమారుడి స్వాగతం

తండ్రి బౌలింగ్‌లో మొదటి బంతికు కుమారుడు సిక్స్ బాదిన అరుదైన ఘటన అఫ్గానిస్థాన్‌లో జరిగింది. వాస్తవంగా క్రికెట్లో తండ్రీకొడుకులు ఒకే మ్యాచ్‌లో ఆడటం చాలా అరుదు. ఒకే జట్టుకు.. వేరువేరు జట్లకు ఒకరి తర్వాత ఒకరు ఆడిన ఉదంతాలున్నాయి. అందుకు ఉదాహరణ క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, అర్జున్ టెండూల్కర్. తొలుత సచిన్ ముంబయికి ఆడిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత వచ్చిన అర్జున్ కూడా ముంబయి ఇండియన్స్‌తో కొనసాగుతున్నాడు. తాజాగా అఫ్గానిస్థాన్ స్టార్ ఆల్‌రౌండర్ మహ్మద్ నబీ విషయంలో అరుదైన విషయం చోటుచేసుకుంది. నబీ, అతడి కుమారుడు ఇద్దరూ ఒకే మ్యాచ్‌లో వేరువేరు జట్ల తరఫున బరిలోకి దిగారు. తన కుమారుడికి ప్రత్యర్థిగా నబీ బరిలో దిగాడు. అఫ్గానిస్థాన్



ప్రీమియర్ టీ20 క్రికెట్ టోర్నీ అయిన స్పాగేజా క్రికెట్ లీగ్ (ఎస్‌సీఎల్)లో మహ్మద్ నబీ.. మిస్ ఐనక్ రీజియన్ తరపున బరిలోకి దిగాడు. అతడి కుమారుడు 18 ఏళ్ల హసన్.. ఐసాఖిల్ అమె రీజియన్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఇరుజట్ల మధ్య మ్యాచ్ సందర్భంగా తొమ్మిదో ఓవర్ వేసేందుకు నబీ వచ్చాడు. తొలి బంతిని తన కుమారుడు హసన్ ఎదుర్కొని దాన్ని మిడ్ వికెట్ మీదుగా అద్భుతమైన సిక్స్‌గా మలిచాడు. సాధారణంగా కుమారుడు సిక్స్ కొడితే ఏ తండ్రికైనా సంతోషమే. కానీ, ఇక్కడ నబీ మాత్రం ముఖంలో ఎలాంటి భావాలూ చూపించలేదు. తన తొలి ఓవర్ లో 12 పరుగులు ఇచ్చిన నబీ మరోసారి బౌలింగ్‌కు రాలేదు. ఈ మ్యాచ్‌లో హసన్ 36 బంతుల్లో 52 పరుగులు చేయడం గమనార్హం.

## కరుప్పు టీజర్‌తో బర్త్‌డే విషెస్

సూర్య, త్రిష జంటగా నటిస్తున్న చిత్రం ‘కరుప్పు’. ఆర్జే బాలాజీ డైరెక్టర్. నేడు సూర్య పుట్టిన రోజు సందర్భంగా సినిమా టీజర్ను విడుదల చేశారు. ‘నా పేరు సూర్య.. నాకు ఇంకోపేరు కూడా ఉంది’, ‘ఇది మన టైమ్’ అంటూ సూర్య తన వింటేజ్ లుక్‌తో ఆకట్టుకుంటున్నారు. టీజర్ ఆధారంగా చూస్తే ఇందులో మాస్ సన్నివేశాలు ఎక్కువగా ఉన్నట్లు అర్థమవుతోంది.





# పవన్.. ఎక్కడైనా ఉంటాడు!

పవన్ కథానాయకుడిగా థియేటర్లకు వస్తున్న ‘హరి హర వీరమల్లు’ సినిమా ప్రీ రిలీజ్ వేడుక బుధవారం విశాఖలో జరిగింది. కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ -విశాఖతో తనకు మంచి అనుబంధం ఉందన్నారు. ‘పవన్ కల్యాణ్ ఎక్కడికి వెళ్తే అక్కడే పుట్టాను.. అక్కడే పెరిగాను అంటాడు’ అంటూ విమర్శించే కూపస్థమండూకాలకు ఒక మాట చెప్తున్నా.. ‘నా పేరే పవన్. అక్కడ, ఇక్కడ ఎక్కడైనా ఉంటా’ అంటూ చరకలేశారు. కల్యాణ్ కీలక పాత్రలో నటించిన పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ ‘హరి హర వీరమల్లు’. క్రిష్. జ్యోతికృష్ణ దర్శకులు. నిధి అగర్వాల్ కథానాయిక. ఏఎం రత్నం నిర్మాత. జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతోంది.

### సత్యానంద్ జీవిత పాఠాలు నేర్పారు..

“విశాఖలోనే నటనలో ఓనమాలు దిద్దుకున్నా. నా గురువు సత్యానంద్. ఉత్తరాంధ్ర ఆటా పాట నా గుండెల్లో అణువణువునా నింపేశారు. ఆయనవద్ద నటన కాదు.. ధైర్యాన్ని నేర్చుకున్నా. ఆయన నాకు జీవిత పాఠాలు నేర్పారు. చిన్నప్పటినుంచి నాకు కోరికలు ఉండేవి కావు. అన్యాయం జరిగితే ఎదురుదాడి చేయాలని అనిపించేది. సినిమాలు చేయాలని, డబ్బులు సంపాదించాలని ఎప్పుడూ అనుకోలేదు. ఒక అభిప్రాయాన్ని చెప్పాలనుకున్నప్పుడు ధైర్యంగా చెప్పాలని సత్యానంద్ నేర్పించారు. అన్నయ్య, వదినలు నన్ను నమ్మారు. వాళ్లే నాకు కనిపించే దైవాలు. నటనకన్నా కూడా నాకు సినిమా మేకింగ్‌పై ఆసక్తి ఏర్పడింది. నేను ఏ సినిమా చేసినా ఒక టెక్నీషియన్‌గా ఆలోచిస్తా. అందుకే నిజ జీవితంలో ఏం చేయగలనో అదే నా సినిమాల్లో చేస్తా”

### ఫిల్మ్ మేకింగుకు కుల, మతాలు లేవు

“మనం ఈ సినిమా గురించి మాట్లాడుకుంటున్నామంటే దర్శకుడు క్రిష్ కారణం. ఆయనే ఈ కథను తీర్చిదిద్దారు. అంతేకాదు 20-30శాతం షూటింగ్ ఆయనే పూర్తి చేశారు. వ్యక్తిగత కారణాలతో ప్రాజెక్ట్ నుంచి తప్పుకొన్నా, జ్యోతికృష్ణ ఈ మూవీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. నేను చేయాల్సిన పని మాత్రమే చేస్తా. ఫలితం దేవుడికి వదిలేస్తా. గతంలో నియంతృత్వ పోకడలు కలిగిన వ్యక్తుల్ని ఎదుర్కొన్నామంటే అది మీరిచ్చిన ప్రోత్సహమే కారణమే. ఫిల్మ్ మేకింగుకు కుల, మతాలు లేవు. మేమంతా మీకు ఆనందం కలిగించడానికి ప్రయత్నం చేస్తాం. అలాంటి నేను ఈ సినిమా మేకింగ్ విషయంలో భయపడుతూ ఉండేవాడిని. ప్రేక్షకులను అలరిస్తుందా? అని అనుకునేవాడిని. కానీ, క్రిష్ టీజర్ విడుదల చేసి వాటిని పటాపంచలు చేశారు”

### సినిమా ఎడ్యుకేట్ కూడా చేయాలి..

“ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి లేకపోతే, ‘హరి హర వీరమల్లు’ మూవీ లేదు. మేమెంత బాగా చేసినా, దానిని ముందుకు తీసుకెళ్లే నేపథ్య సంగీతం, పాటలు లేకపోతే మూవీ ఆకట్టుకోదు. అకాడమీ అవార్డు విన్నర్ మనతో కలిసి ప్రచారం చేస్తున్నారంటే అది మన అదృష్టం. సినిమా ఎంటర్టైన్ చేస్తే చాలని అనుకుంటారు. కానీ, నా సినిమాలు ఎడ్యుకేట్ కూడా చేయాలి. ప్రజా కంటకుడైన ఔరంగజేబు తీసుకెళ్లిపోయిన కోహినూర్ వజ్రాన్ని తీసుకురావడమే ఈ కథ. సనాతన ధర్మం అంటే ఏ మతానికీ వ్యతిరేకం కాదు. అందరినీ కలిపేది” అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# రానాకు ఈడీ మళ్లీ సమన్లు



బెట్టింగ్ యాప్‌ల కేసులో విచారణకు హాజరయ్యేందుకు గడువు కావాలంటూ సినీ నటుడు రానా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ను కోరిన సంగతి తెలిసిందే. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు నిర్వాహకులు ఇచ్చిన పారితోషికానికి సంబంధించి మనీలాండరింగ్ జరిగిందనే అనుమానంతో ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలోనే రానాతోపాటు సినీనటులు ప్రకాశ్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి తదితరులకు నోటీసులు జారీ చేసింది. బుధవారం రానా ఈడీ ఎదుట హాజరుకావాల్సి ఉంది. ముందస్తు కార్యక్రమాలు, షూటింగ్‌ల వల్ల బుధవారం విచారణకు హాజరు కాలేనని, తనకు కొంత గడువు కావాలని రానా.. ఈడీని కోరారు. ఆయన చేసిన అభ్యర్థనపై ఈడీ అధికారులు స్పందించారు. ఆగస్టు 11న కచ్చితంగా విచారణకు రావాలంటూ తెలిపారు. మరోవైపు సినీనటులు ప్రకాశ్‌రాజ్ ఈనెల 30న, విజయేవరకొండ ఆగస్టు 6న, మంచులక్ష్మి ఆగస్టు 13 తేదీల్లో విచారణ నిమిత్తం తమ ఎదుట హాజరుకావాలంటూ ఈడీ అధికారులు ఇప్పటికే తమ నోటీసుల్లో పేర్కొన్నారు. ఇంకా పలువురు సెలెబ్రిటీలు, యూట్యూబర్లకు నోటీసులు జారీ చేసి విచారించనున్నారు. రాష్ట్రంలో బెట్టింగ్ యాప్‌ల కారణంగా అనేకమంది అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడిన నేపథ్యంలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఆయా యాప్‌లపై కేసులు నమోదయ్యాయి. వీటన్నింటినీ కలిపి విచారించే ఉద్దేశంతో ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఈ అంశంపై సిట్ విచారణ జరుపుతుండగా... మరోవైపు ఇదే కేసులో నిధుల మళ్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం గమనార్హం.

# ఓటీటీ స్ట్రీమింగ్‌కు ఇట్టిమాని:..

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ నటించిన కామెడీ డ్రామా ఒకటి తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. జిబి-జోజు దర్శకత్వంలో రూపొందిన చిత్రం ‘ఇట్టిమాని: మేడ్ ఇన్ చైనా’. రాధికా శరత్ కుమార్, లలిత, హనీ రోజ్, సిద్ధిఖీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. 2019లో మలయాళంలో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. రూ.12 కోట్లతో నిర్మిస్తే రూ.35 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. ఈ సినిమా ఈటీవీ విన్‌లో నేటినుంచి అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈటీవీ విన్ పోస్టర్‌ను పంచుకుంది. “పరిమితులు లేని నవ్వులకు సిద్ధంకండి ‘ఇట్టిమాని మేడ్ ఇన్ చైనా’ నవ్వులు పంచే తెలుగు కామెడీ మీకోసం వస్తోంది. జులై 24నుంచి ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ కానుంది” అని సోషల్ మీడియా వేదికగా తెలిపింది. మోహన్‌లాల్ ఇందులో ద్విపాత్రాభినయం చేశారు. తండ్రీ కొడుకుల పాత్రల్లో నటించి అలరించారు.



## ఏది కాదనుకున్నానో అదే అయ్యింది!

నటి రెజీనా పరిశ్రమకు వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. 20 ఏళ్ల కెరీర్‌ను మైలురాయిగా ఎందుకు చూస్తారో అర్థమైందని, కొన్నేళ్లుగా వరుసగా తెరపై కనిపించనప్పటికీ 20 ఏళ్లంటే చాలా పెద్ద విషయమని అన్నారు రెజీనా. “2015-16లో నాకు పని చేయాలనిపించలేదు. యాక్టింగ్ మానేయాలనుకున్నాను. అంగీకరించిన ప్రాజెక్టు పూర్తి చేశాను. 2018 నుంచి అవకాశాలు వరుస పెట్టాయి. ఒకేతరహా పాత్రల్లో నటించకూడదని నిర్ణయించుకున్నాను. టాలీవుడ్‌లోకి వెళ్లిన తొలినాళ్లలో ఉదయం 6 గంటలకే నాకు డైలాగులు తెచ్చి ఇచ్చేవారు. అప్పుడు నాకు తెలుగు రాదు. దీంతో ఎంతో కష్టపడాల్సి వచ్చింది. అన్ని డైలాగులు కంఠస్థం చేశాను. భావోద్వేగాలను అర్థం చేసుకున్నాను. లైన్ టూ లైన్ నేర్చుకోవడం ప్రాక్టీస్ చేశా. ఇప్పుడు తెలుగు బాగా మాట్లాడగలను. నాకు సినీ నేపథ్యం లేదు. ఇండస్ట్రీకి రావాలనుకున్నప్పుడు నటించి, ఇంటికి వచ్చేయడమే అని భావించాను. కానీ, కాలం గడిచేకొద్దీ పీఆర్‌లు, సోషల్ మీడియా ప్రాధాన్యం గురించి అర్థమైంది. నేను వీటికి చాలా రోజులు దూరంగా ఉన్నాను. నా నటనను చూసి అవకాశం ఇవ్వాలి కానీ, పబ్లిసిటీ చూసి కాదని అనుకున్నాను. కానీ, ఇప్పుడు సోషల్ మీడియా ద్వారానే నా పనిని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్తున్నాను” అని చెప్పారు.

